సాక్షి 24|7
గుంటూరు
బుధవారం 3-1-2018

హత్య.. ఆపై ఆత్మహత్య!

- పోతనకట్టవారిపాలెంలో వ్యక్తి హత్య
- అక్రమ సంబంధాల నేపథ్యంలో ఘటన
- నిందితుడిగా భావిస్తున్న నాంచారయ్య ఆత్మహత్య


నాంచారయ్య (ఫైల్)

18లో

గురజాల మండలం పులిపాడులో జరిగిన సభకు ఎంపీపీ మంజుల స్థానంలో హాజరైన భర్త కాంతారావు, జెడ్పీటీసీ ఎలిజబెత్‌రాణి స్థానంలో భర్త గనిపల్లి శ్యామ్, (ఇన్‌సెట్‌లో) బొల్లాపల్లి మండలం పమిడిపాడులో ప్రశ్నించిన వైఎస్సార్ సీపీ నాయకులను దౌర్జన్యంగా నెట్టివేస్తున్న పోలీసులు





ప్రశ్నిస్తే... బెదిరింపే!

ప్రజాసమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చంద్రబాబు సర్కార్ కలరింగ్ ఇస్తోంది. కానీ.. క్షేత్రస్థాయిలో మాత్రం 'దేశం' నేతలు ప్రతిపక్ష నేతలు, ప్రజలు సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసుల సాయంతో బెదిరించి వారిని దౌర్జన్యంగా సభ నుంచి నెట్టివేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేను కనీసం వేదికపైన కూడా కూర్చోనివ్వకుండా చేశారు. కాగా మహిళలకు టీడీపీ అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెబుతున్నప్పటికీ మహిళా ప్రజాప్రతినిధులను పక్కనబెట్టి వారి భర్తలే వేదికపై కూర్చోవడం మంగళవారం సభల్లో కనిపించింది.

- 13లో ▸

నిఘా నీడలో గొట్టిపాడు

ఇరువర్గాలకు చెందిన 53 మందిపై కేసులు


డ్రోన్ కెమెరాల పని తీరును పరిశీలిస్తున్న అర్బన్ ఎస్పీ విజయారావు

- రెండు వర్గాలతో చర్చించిన పోలీస్, అధికార వర్గాలు
- శాంతి కమిటీల ఏర్పాటు
- మంగళవారం రెండు చిన్న ఘటనలతో ఉద్రిక్తత
- గ్రామాన్ని ఆధీనంలోకి తీసుకుని పోలీసుశాఖ ముమ్మర గస్తీ

18లో

ఎన్నెస్పీ భూమి కబ్జా కోరల్లో


భూమిని ఆక్రమించి చదును చేయించిన దృశ్యం

ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఏళ్ల నుంచి ఎన్నెస్పీ కింద ఉన్న భూములు నేడు కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకుంటున్నాయి. ఆక్రమణల పర్వంతో కుంచించుకుపోతున్నాయి. తాజాగా నకరికల్లులోని ఎన్నెస్పీ భూములను కొందరు అక్రమార్కులు కాజేయడానికి రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి చదును చేయించారు.

18లో

వైద్యం బంద్



జీజీహెచ్ ఎదుట ధర్నా చేపట్టిన వైద్యులు

- విధులు బహిష్కరించి నిరసన
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు సరికావని మండిపాటు

2లో

పుస్తకం.. హస్త భూషణం



9లో

సాక్షి పండుగ సంబరాల్లో రోజుకొకరు లక్షాధికారి

9వ రోజు విజేత ఎ.దేదీప్య – విజేత సూపర్‌మార్కెట్ కస్టమర్

షాపింగ్ చేయండి.. లక్షాధికారి కండి



సాక్షి సంబరాలలో లక్కీ డ్రా తీస్తున్న ఎండీ షాహిదా

ఎస్‌వీఎన్‌కాలనీ(గుంటూరు):

గుంటూరులో సాక్షి పండుగ సంబరాలు కస్టమర్ల ఇంట లక్ష్మీకళను తెస్తున్నాయి. రూ.లక్షల బహుమతితో రోజుకొకరి కుటుంబాల్లో ఆనంద కాంతులు నింపుతున్నాయి. మంగళవారం సాక్షి పండుగ సంబరాలు 9వ రోజు లక్కీడ్రా విజేతలను ప్రకటించారు.

అమరావతిరోడ్డులోని తాగూర్ మోడ్రన్ రా రైస్‌మిల్లులో...

నగరంలోని అమరావతిరోడ్డులో ఉన్న తాగూర్ మోడ్రన్ రా రైస్‌మిల్లులో మంగళవారం 9వ రోజు డ్రా విజేతల ఎంపిక ప్రక్రియ కొనసాగింది. 8వ రోజు డ్రా విజేత ఎండి.షాహెదా తన చేతుల మీదుగా 9వ రోజు డ్రా విజేతను ఎంపిక చేశారు. ఇందులో విజేత సూపర్‌మార్కెట్ కస్టమర్ ఎ.దేదీప్యకు బంపర్ బహుమతి రూ.లక్ష నగదు వరించింది. తాగూర్ మోడ్రన్ రా రైస్‌మిల్ అధినేత గమిని నాగేశ్వరమ్మ, తాగూర్ మోడ్రన్ రా రైస్‌మిల్ మేనేజింగ్ డైరెక్టర్ గమిని తాతారావులతోపాటు, రైస్‌మిల్‌కు విచ్చేసిన పలువురు కస్టమర్‌లు డ్రాలను తీసి ఐదుగురు కన్సొలేషన్ బహుమతుల విజేతలను ఎంపికచేశారు.

కార్యక్రమంలో సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి, మేనేజర్ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు. డ్రా ప్రక్రియ పారదర్శకంగా కొనసాగడంపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈనెల 24న ప్రారంభమైన సాక్షి పండుగ సంబరాలు జనవరి 7వ తేదీవరకు కొనసాగుతాయని సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి తెలిపారు. పండుగ సంబరాలకు టీవీ పార్టనర్‌గా సాక్షి టీవీ, రేడియో పార్టనర్‌గా రెడ్‌ఎఫ్‌ఎం వారు వ్యవహరిస్తున్నారు.

స్పాన్సర్లు వీరే...

సాక్షి పండుగ సంబరాలకు ప్రధాన స్పాన్సర్‌గా విజయ్ డిజిటల్స్ వ్యవహరిస్తోంది. స్పాన్సర్‌గా విజేత సూపర్‌మార్కెట్, పవర్డ్ బై గా ఆప్షన్ మొబైల్స్, కోస్పాన్సర్‌గా సరిపూడి సుజుకి, మూర్తి ఫ్యాషన్స్, కార్పొరేట్ వెంచర్స్, తాగూర్ మోడరన్ రైస్‌మిల్ వ్యవహరిస్తున్నాయి. గిఫ్ట్ స్పాన్సర్‌గా ట్రిప్లెక్స్ సోప్స్, స్మార్ట్‌లైఫ్, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్ ఫ్యాషన్ ఫర్ మెన్, నిత్యం వంటనూనెలు, బాలాజి స్వీట్స్ వ్యవహరిస్తున్నాయి.

9వ రోజు డ్రా విజేతలు వీరే...

సాక్షి పండుగ సంబరాలులో భాగంగా 9వ రోజు మంగళవారం నిర్వహించిన డ్రాలో విజేత సూపర్ మార్కెట్ కస్టమర్ ఎ.దేదీప్య బంపర్ బహుమతిగా రూ.లక్ష నగదును సొంతంచేసుకున్నారు. మొదటి కన్సొలేషన్ బహుమతిని సి.హెచ్.దుర్గాప్రసాద్(ఆప్షన్స్ మొబైల్స్) రెండో కన్సోలేషన్ ఎం.శ్రీనివాసరావు (ఆప్షన్స్ మొబైల్స్), మూడో కన్సోలేషన్ ఎస్.కె.సల్మా(విజయ్ డిజిటల్స్) నాలుగో కన్సోలేషన్ యు.సునీల్(విజేత సూపర్‌మార్కెట్), ఐదో కన్సోలేషన్ నజీర్ (రాయల్ సెల్యులార్) గెలుపొందారు.

ఊహించని అదృష్టం



నేను ఊహించని అదృష్టం ఇది. ఇందుకు మొదట సాక్షి పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. జీవీఆర్ అండ్ ఎస్ కళాశాలలో అధ్యాపకురాలిగా బాధ్యతలు నిర్వరిస్తున్నాను. విజేత సూపర్‌మార్కెట్‌లో సాధారణంగానే షాపింగ్ పూర్తి చేశాను. అక్కడి సిబ్బంది సాక్షి పండుగ సంబరాలు కూపన్ ఇచ్చారు. వివరాలు నింపి డ్రాప్‌బాక్స్‌లో వేశాను. లక్కీడిప్‌లో రూ.లక్ష బహుమతి లభించడం ఆనందంగా ఉంది. సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు సాక్షి పండుగ సంబరాలు ఒక అవకాశంగా భావించవచ్చు. **–ఎండి.షాహెదా, 8వ రోజు లక్కీడ్రా విజేత**

కస్టమర్ల స్పందన అనూహ్యం



గుంటూరులో ప్రవేశపెట్టిన సాక్షి పండుగ సంబరాలకు విశేష ప్రజాదరణ లభిస్తోంది. తాగూర్ మోడ్రన్ రా రైస్‌మిల్‌లో అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో కూడిన బియ్యం లభిస్తాయి. మా కస్టమర్‌లు ఎంతో ఆసక్తిగా ఈ సంబరాల్లో పాల్గొంటున్నారు. వారి ఆకాంక్షలకు తగ్గట్టుగా బహుమతులు గెలుపొందడం శుభపరిణామం. ఈ కార్యక్రమం కస్టమర్లలో ఆసక్తిని పెంచడంతో పాటు సేల్స్ పెరిగింది.

– గమిని తాతారావు, మేనేజింగ్ డైరెక్టర్ తాగూర్ మోడ్రన్ రా రైస్‌మిల్

5న జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

గుంటూరు స్పోర్ట్స్ : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల ఐదున బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో అండర్ –10, 12 బాల బాలికల విభాగంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.శేషయ్య మంగళవారం తెలిపారు. అండర్–10 విభాగంలో 100మీ, 60మీ, 150మీ పరుగు, లాంగ్ జంప్‌లో పోటీలు జరుగుతాయన్నారు. అండర్ –12 విభాగంలో 100మీ, 80మీ, 150మీ, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లో పోటీలు జరుగుతాయని తెలిపారు. అసక్తి గల క్రీడాకారులు రూ.100 చెల్లించి నాలుగో తేదీ సాయంత్రం 5 గంటలలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9705383628 నెంబరులో సంప్రదించాలన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా జట్టు ఎంపిక

గుంటూరు స్పోర్ట్స్: జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో మంగళవారం బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించినట్లు అసోసియేషన్ కార్యదర్శి డి.మహేంద్ర కుమార్ వెల్లడించారు. 13 మంది పురుషులు, 29 మంది మహిళలను మాస్టర్స్ అథ్లెటిక్స్ జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. క్రీడాకారులకు రవాణా చార్జీలతో పాటు క్రీడా దుస్తులు అందజేస్తామని చెప్పారు.

తప్పిపోయిన బాలలు పోలీసుల చెంతకు



చిన్నారులను చిల్డ్రన్ వెల్ఫేర్ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

చిలకలూరిపేటటౌన్: తప్పిపోయిన బాలలను చిలకలూరిపేట అర్బన్ పోలీసులు చేరదీశారు.వివరాలిలా ఉన్నాయి...ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన ముగ్గురు చిన్నారులు తమ బంధువులు చిలకలూరిపేట పట్టణంలో నివశిస్తున్నారని తెలుసుకుని వచ్చారు.కళామందిర్ సెంటర్‌లో వెంకయ్య, పోలమ్మ, భవాని అనే ముగ్గురు బాలలు తచ్చాడుతుండగా అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులు గమనించి చేరదీశారు. వివరాలు అడిగారు తండ్రి చనిపోయాడని,తల్లి ఎక్కడకు వెళ్లిందో తెలియదని చెప్పారు.దీంతో అర్బన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎస్సై కోటయ్య గుంటూరు చిల్డ్రన్ వెల్ఫేర్ సొసైటీకి ఫోన్ చేసి సమాచారం అందించారు.పేటకు చేరుకున్న నిర్వాహకులకు చిన్నారులను అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు.పిల్లల వివరాలను పోలీసులు నమోదు చేసుకున్నారు.

9న పెన్షన్ సాధన సమితి ధర్నా

నగరంపాలెం(గుంటూరు): ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ జనవరి 9న పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో తాలుకా స్థాయిలో జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ ఏపీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బాజిత్ తెలిపారు. మంగళవారం మెడికల్ కళాశాల ఎదుట ఉన్న ఎన్‌జీవో హోంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఏర్పాటు చేసిన పెన్షన్ సాధన కమిటీ సమావేశంలో ధర్నా సందర్భంగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు ప్రతాప్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం అన్ని సంఘాలు ఒకే వేదికమీదకు వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచటానికి ఆందోళనకు పిలుపు నివ్వటం మంచి పరిణామం అన్నారు. యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం హనుమంతరావు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారానే సీపీఎస్ రద్దు సాధ్యం అవుతుందన్నారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామచంద్రయ్య,ఏపీటీఎఫ్ అధ్యక్షుడు కె బసవలింగారావు మట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నగ్రమత్ కుమార్, ఆర్‌యుపీపీ నాయకులు కె సాంబయ్య, పీఆర్‌టీయు నాయకులు జ్ఞానేశ్వరరావు, యుటీఎఫ్ నాయకులు నాగమల్లేశ్వరరావు, ఏపీఎన్‌జీవో నాయకులు చలపతిరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైద్యసేవలను ఆపి ప్రైవేటు వైద్యుల ఆందోళన

గుంటూరు మెడికల్ : కేంద్ర ప్రభుత్వం అల్లోపతి వైద్యులకు వ్యతిరేకంగా తయారు చేస్తున్న విధానాలను నిరసిస్తూ మంగళవారం నవ్యాంధ్ర రాజధాని గుంటూరులో ప్రైవేటు ఆస్పత్రుల్లో ఓపీ వైద్యసేవలను నిలిపివేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్యసేవలను నిలిపివేసి నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు చేతపట్టుకుని నగరంలో ర్యాలీలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జీజీహెచ్‌లో వైద్యులు, వైద్య విద్యార్థులు నినాదాలు చేశారు. గుంటూరు మెడికల్ కాలేజ్ మీదుగా మెడికల్ క్లబ్ వరకు ర్యాలీ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) గుంటూరు నగరశాఖ ఆధ్వర్యంలో క్లబ్‌లో జరిగిన సమావేశంలో పలువురు వైద్యులు కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండించారు. ఆయుర్వేద, హోమియో వైద్యులు ఏడాదిపాటు బ్రిడ్జి కోర్సు చదివి అల్లోపతి వైద్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విధి విధానాలు తయారు చేసేందుకు సిద్ధమవటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సంఘ నేతలు తెలిపారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దుచేసి నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటుచేయటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. దీనిలో వైద్యుల పాత్ర పరిమితం చేసి రాజకీయ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చి పొలిటికల్ కౌన్సిల్‌గా చేసే ఆలోచనలను కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అల్లోపతి వైద్యులకు వ్యతిరేకంగా తయారు చేస్తున్న విధానాలు ఉపసంహరించుకోవాలని లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ గడ్డం వేణుగోపాల్, సెక్రటరీ డాక్టర్ ఆవుల శ్రీనివాస్, నేతలు డాక్టర్ నాగళ్ల కిషోర్, డాక్టర్ గార్లపాటి నందకిషోర్, డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు, డాక్టర్ టి. చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ గడ్డిపాటి బాబురావు, డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

13 నుంచి జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

నరసరావుపేట ఈస్ట్: సంక్రాంతిని పురస్కరించుకుని ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు ఈపూరు మండలం ఆరేపల్లిముప్పాళ్ల గ్రామంలో జాతీయ స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు జరుగుతాయని రైతుమిత్ర కమిటీ సభ్యుడు తల్లపనేని రామారావు మంగళవారం తెలిపారు. పోటీలు నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో డే అండ్ నైట్ మ్యాచ్‌లుగా జరుగుతాయన్నారు. విజేతలకు రూ.2.5 లక్షలను బహుమతులుగా అందజేయనున్నట్లు తెలిపారు. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్‌ది సీరిస్, బెస్ట్‌ప్లేయర్‌కు నగదు బహమతి ఇస్తామని తెలిపారు. పాల్గొనే క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులు, వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు.

SAKSHI MEDIA GROUP
సాక్షి సాక్షి SAKSHI TV
www.sakshi.com

Main Sponsor
విజయ్ డిజిటల్

Supported by
విజేత Fresh Healthy Living

Powered by
Options the new face of smart phones

సమర్పిస్తున్నాం

ఈ పేజీలో నిర్దేశించిన షాపులలో కొనుగోలు చేయండి.
లక్కీడ్రా కూపన్ పొందండి.. లక్షాధికారి కండి...
మరియు మరెన్నో కన్సలేషన్ బహుమతులు పొందండి

1వ సాక్షి పండుగ సంబరాలు
డిసెంబర్ 24-2017 నుండి జనవరి 07-2018 వరకు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి వస్తోంది.

సాక్షి పండుగ సంబరాలు గత 8 సంవత్సరాలుగా హైదరాబాద్, వైజాగ్ మరియు విజయవాడ నగరాలలో ఘన విజయం సాధిస్తూ... ఎంతో మందిని లక్షాధికారులను చేసింది. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం గుంటూరులో అతి పెద్ద షాపింగ్ ఫెస్టివల్‌ని **విజయ్ డిజిటల్** వారి సౌజన్యంతో **సాక్షి** మీ కోసం తెస్తుంది. ఈ పండుగ సంబరాలలో మీరు పాలుపంచుకుని మీ కస్టమర్లకు పండుగ ఆనందాన్ని కలుగ జేయండి.

పండుగ సంబరాల కాలంలో ఈ క్రింద సూచించిన షాపులలో షాపింగ్ చేసి ప్రతిరోజూ వారు అందించే లక్కీ కూపన్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులతో పాటు 15 రోజులు రోజూకో **లక్ష నగదు బహుమతి** కూడా గెలుచుకునే అద్వితీయ అవకాశాన్ని పొందండి.



Co-Sponsors

సరిపూడి SUZUKI గుంటూరు

హోల్‌సేల్ & రిటైల్ ఫ్యాబ్రిక్ స్టోర్ మూర్తి ఫ్యాషన్స్ లాలాపేట - అరండల్‌పేట, గుంటూరు.

CORPORATE VENTURES THE NEW ERA IN DEVELOPMENT A UNIT OF CORPORATE ASSOCIATES Door No. 6-10-2/1, 10/3, Arundelpet, Guntur - 2 ☎ 0863-6552444, 8101010168, 8101010169 www.corporateassociates.in

ISO 9001 : 2015 రాగూర్ మోడరన్ రా రైస్ మిల్ అమరావతి రోడ్, గుంటూరు ✆223 6299, 235 4092, 929 999 3492

GIFT Sponsors: XXX | Smart Life Fitness Equipment & Cycles | CELKON Mobiles | TWILLS | Sree Balaji GHEE SWEETS గుంటూరు | WHITE HOUSE FASHION FOR MEN | Radio Partner RED FM 93.5

సాక్షి పండుగ సంబరాలు
9వ రోజు డ్రా విజేతలు
వేదిక : రాగూర్ మోడరన్ రా రైస్‌మిల్, అమరావతిరోడ్, గుంటూరు

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	054089	ఏ.దేవీప్యా	విజేత సూపర్ మార్కెట్
మొదటి కన్సలేషన్	029421	సి.హెచ్. దుర్గాప్రసాద్	ఆప్షన్స్ మొబైల్
రెండవ కన్సలేషన్	029349	యన్.శ్రీనివాసరావు	ఆప్షన్స్ మొబైల్
మూడవ కన్సలేషన్	058665	షేక్ సల్మా	విజయ్ డిజిటల్
నాల్గొవ కన్సలేషన్	053311	యు. సునీల్	విజేత సూపర్‌మార్కెట్
ఐదవ కన్సలేషన్	052308	నజీర్	రాయల్ సెల్యూలర్

సాక్షి పండుగ సంబరాలు
10వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక : CORPORATE VENTURES THE NEW ERA IN DEVELOPMENT డోర్ నెం. 6-10-2/1 10/3, అరండల్‌పేట, గుంటూరు.

గమనిక : విజయ్ డిజిటల్, విజేత సూపర్ మార్కెట్, ఆప్షన్స్ మొబైల్ షోరూమ్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రచురించిన షోరూమ్స్‌లో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి.



సాక్షి పండుగ సంబరాల ప్రకటనల కొరకు సంప్రదించండి.
సెల్ : 9912220746
9912220356

ఎంత కొంటే.. అంత ఉచితం... భారీ డిస్కౌంట్లు - అతి తక్కువ ధరలు 2000/- కొనుగోలుపై 300/- స్పాట్ షాపింగ్ ఫ్రీ... మూర్తి ఫ్యాషన్స్ లాలాపేట - అరండల్‌పేట, గుంటూరు.

స్మార్ట్‌ఫోన్ కొనండి లక్షాధికారి కండి. BAJAJ FINSERV CAPITAL FIRST EMI సదుపాయం కలదు. రాయల్ సెల్యూలర్ ఉమెన్స్ కాలేజీ ఎదురు, సాంబశివరావుపేట, గుంటూరు బ్రాంచ్: బ్రాడీపేట 4/7, గుంటూరు. సెల్: 9885179264

VSL CERA TILE GALLERY RRV Complex 1st Floor, Amaravathi Road, Nagaralu GUNTUR. Cell:9640294656,9711434043


శుభమ్ కలుగునుగాక Triplex వారి నాణ్యమైన ఉత్పత్తులు ఇప్పుడు తక్కువ ధరలలో... XXX HI-POWER డిటర్జెంట్ పౌడర్ పాత రేటు రూ 75/- ఇప్పుడు కేవలం రూ 60/- మాత్రమే e-mail: bccppl@gmail.com

SURYA CEM 31 YEARS DELIGHT CHEMICALS PVT. LTD. PIDUGURALLA

తులసీ'స్ డెంటిస్ట్రీ 9/1 అరండల్‌పేట, గుంటూరు-2 ✆8374827999, 0863-2251345 డా॥ కె. తులసీ కుమార్ రెడ్డి M.D.S., Oral & Maxillofacial Surgeon

KURNOOL DAMODARA OIL MILL 34 & 35, 3rd Phase, Industrial Estate, KURNOOL - 518 003. A.P. ✆08518 - 231552, 232879

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196



సంత :
మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూరగాయల సంత జరుగుతుంది. ఈ సంతలో అన్ని రకాల తాజా కూరగాయలు లభిస్తాయి.

కరెంటు బిల్లులు :
మండలంలోని చందోలు గ్రామంలో గురువారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు బిల్లులు చెల్లించవచ్చని సూచించారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి సభ
పిట్టలవానిపాలెం: మండలంలోని రెండు గ్రామాల్లో బుధవారం జన్మభూమి మాఊరు ఐదో విడత కార్యక్రమం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో గణేష్‌బాబు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంగుపాలెం గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద, జీఎన్‌పాలెం రామమందిరం వద్ద జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధి కారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

ఏఎస్‌ఐ పాలస్ బదిలీ

బదిలీపై వెళుతున్న ఏఎస్‌ఐ పాలస్

కర్లపాలెం: కర్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న పాలస్ నరసరావుపేట టౌన్‌కు బదిలీ అయ్యారు. చుండూరు మండలంలో ఏఎస్‌ఐగా పనిచేస్తూ గత 8నెలల క్రితం కర్లపాలెం స్టేషన్‌కు వచ్చారు. మంగళవారం కర్లపాలెంలో విధుల నుంచి రిలీవ్ అయ్యారు.

వెండితెర తెలుగు/హిందీ

బాపట్ల	
రంగీలా	అలంకార్
దువ్వాడ జగన్నాథం	అన్నపూర్ణ
హలో	శ్రీనివాస
ఖాజీపాలెం	
ఎంసీఏ	విజయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
పిట్టవానిపాలెం	
ఇంద్రసేన	వెంక్రటామా పిక్చర్ ప్యాలెస్
కర్లపాలెం	
టెన్	తిరుమల వెంకటేశ్వర

అర్జీలతో మమ!

- గత అర్జీలపై ప్రస్తావనే లేదు
- జన్మభూమి కమిటీ సభ్యులదే హవా

బాపట్ల: ప్రభుత్వం చేపట్టిన ఐదో విడత జన్మభూమి గ్రామసభల్లో పింఛన్లు...అర్జీలు తీసుకోవటంతో సరిపెట్టారు. మండలంలోని ఈతేరు, గుడిపూడిలో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ పాల్గొని పింఛన్లు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. జన్మభూమి సభలకు రాకపోతే వచ్చే సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోతాయంటూ జన్మభూమి కమిటీలు ప్రజలను సభలకు రావాల్సిందిగా ఒత్తిడి ప్రారంభించారు. అసలే పనులు సీజన్ కావటంతో సభలకు వెళ్ళి ఉపాధి కోల్పోతామని ప్ర జలు భావిస్తున్నప్పటికీ తప్పనిసరిగా రావాల్సిందేనంటూ హుకుం జారీ చేస్తున్నారు.


ఈతేరు,గుడిపూడిలో జరిగిన జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్


తుమ్మలపల్లిలో మహిళకు రేషన్‌కార్డు అందజేస్తున్న తహసీల్దార్ ఎన్‌వీ ప్రసాద్

ప్రస్తావనే లేని గత అర్జీలు..
రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇంటి నిర్మాణాలకు సంబంధించి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో 6వేలకుపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, ఎక్కువ శాతం ఇంటి నిర్మాణం, స్థలాలు కోసమే పెండింగ్‌లో ఉన్నాయి. రేషన్ కార్డులకు కూడా దరఖాస్తు చేసుకున్న వారిలో ఎక్కువ మందివి ఆన్‌లైన్‌లోనే నిలిచిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గృహాలకు సంబంధించి మూడువేల వరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వారికి 30 ఎకరాలు కొనుగోలు చేసి వాటిని పంపిణీ చేస్తామని చెబుతున్నారు. గృహనిర్మాణానికి సంబంధించి అడుగు ముందుకు పడలేదు.

పిట్టలవానిపాలెం మండలంలో..
గత జన్మభూమిలో రేషన్ కార్డు కోరుతూ 595 అర్జీలు అందగా, అన్ని అర్జీలను ఆన్‌లై న్‌లో నమోదు చేశారు. ఇంటి నివేశనా స్థలాల కోసం 195 అర్జీలు అందగా భూసేకరణ చేసిన తర్వాత పరిష్కరిస్తామని నమోదు చేశారు.

కోమలి(పిట్టలవానిపాలెం): సంక్షేమ పథకాలు అమలు టీడీపీకే సాధ్యం అని ఎంపీపీ బీవీ సులోచన చెప్పారు. మండలంలోని కోమలి గ్రామంలో మంగళవారం జన్మభూమి-మాఊరు ఐదో విడత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు, అవసరాలు గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శ్యామల వెంకటప్పమ్మ, మోహనరెడ్డి, మోదుగుల వీరారెడ్డి, మోదుగుల వెంకటరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుధారాణి, ఏఈలు శ్రీనివాసరావు, కార్యదర్శి కొల్లిపర పద్మజ, శ్రీనివాసరావు తదితరులున్నారు.

కర్లపాలెం: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ తెలిపారు. నాగరాజుపాలెం గ్రామంలో మంగళవారం సర్పంచి షేక్ వహిదాభీ అధ్యక్షతన ఎంపీడీవో శరత్‌బాబు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదుస్సులు నిర్వహించాలని కోరారు. గేదెలకు పశు సంవర్థక శాఖ ద్వారా ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు. రేకుల షెడ్డులు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలని అధికారులను అడిగారు. అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవనం నిర్మించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం అధికారులు పింఛన్లు, రేషన్ కార్డు మంజూరైన వారి పేర్లు చదివి వినిపించారు. రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

తుమ్మలపల్లి గ్రామంలో...
తుమ్మలపల్లి గ్రామ సర్పంచి దబ్బుకూటి సామ్రాజ్యం అధ్యక్షతన తహసీల్దార్ ఎన్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు గ్రామసభ జరిగింది. ఈసభలో వివిధ రకాల పింఛన్ల కోసం 4, రేషన్ కార్డుల కోసం 4, పక్కాగృహం మంజూరు చేయాలని ఒక అర్జీ వచ్చాయి. తహసీల్దార్ ఎన్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు. పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాపట్ల ఏడీఏ ఏవీయస్ ప్రసాద్, ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఏఎంసీ చైర్మన్ ఆంజనేయరాజు, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరమ్మ, వీరయ్య, ఎంఈవో మనో రంజని, డాక్టర్ అబ్రహం లింకన్, పశువైద్యాధికారి తిరుమల తేజ, ఏవో జె.వాసంతి, వివిధ శాఖల ఏఈలు దిలీప్, ప్రసాద్, రమేష్‌బాబు, కోటేశ్వరరావు, శిరీష, ఏపీఎంవో వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శేష మ్మ ఇందిర, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సాంబశివరావు, సర్వేయర్ లక్ష్మీనారాయణ, డీటీ నరసింహరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

కనుల పండువగా పున్నమి గరుడ సేవ


చేబ్రోలు: చారిత్రక ప్రసిద్ధి చెందిన చేబ్రోలులోని శ్రీ భూ నీలా సమేత ఆదికేశవస్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి పున్నమి గరుడ సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అర్చక స్వామి ఫణిహారం శ్రీధర్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరిగాయి. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గరుడ సేవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదికేశవ స్వామికి ప్రత్యేక పూజలు, అబిషేకాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్వామికి గ్రామోత్సవం కన్నుల పండువగా జరిగింది. గరుడ సేవలో స్వామి వారిని దర్శించుకుంటే వివిధ దోషాలు తొలగిపోతాయని ప్రతీతి. గరుడ సేవలో ఆదికేశవ స్వామి గ్రామంలోని పురవీధుల్లో ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తీర్థప్రసాదాల వినియోగాన్ని అర్చకులు నిర్వహించారు.

బులియన్ మర్చంట్స్ నూతన కార్యవర్గం
పొన్నూరు(చేబ్రోలు): పొన్నూరు బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఆలపాటి ఓంకార్‌నాథ్, కార్యదర్శిగా షేక్ మహమ్మద్ గౌస్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు ప్రముఖులు, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

భిక్షాటన చేస్తూ వృద్ధుడి మృతి
కనగాల(చెరుకుపల్లి): భిక్షాటన చేస్తూ ఓ వృద్ధుడు చనిపోయిన సంఘటన మండలంలోని కనగాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం మండలంలోని కనగాల గ్రామంలో ఓ వృద్ధుడు గత 6 సంవత్సరాల నుంచి గ్రామంలో భిక్షాటన చేస్తున్నాడు. వయస్సు పైబడటంతో అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడని ఏఎస్సై బ్రహ్మం తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై బ్రహ్మం తెలిపారు. చనిపోయిన వృద్ధుడ్ని స్వయంగా గ్రామస్థులే కులమతాలకు అతీతంగా ఖననం చేశారు. ఖననం చేసిన వారిలో సర్పంచ్ షేక్ నసీమా బేగం, షేక్ కరిముల్లా, ఖుద్దూష్, కడవర్తి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, పలువురు గ్రామస్థులు ఉన్నారు.

సమస్యల చెరలో సరస్వతీ నిలయాలు

- కనీస సౌకర్యాలు కరువు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు
- అవస్థలు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



శిథిలావస్థకు చేరిన ముత్తాయపాలెం ప్రాథమిక పాఠశాల



శ్లాబుకు పెచ్చులూడి ప్రమాదకరంగా ఉన్న స్కూల్

బాపట్లటౌన్: సరస్వతీ నిలయాల్లో కనీస వసతులు కరువయ్యాయి. పాఠశాల ప్రారంభమై అర్ధసంవత్సరం దాటినప్పటికీ పాఠశాలల్లోని మౌలిక వసతులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే రీతిలో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అనేకసార్లు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించినా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. స్కూళ్లలో తాగునీటి వ్యవస్థ కూడా సక్రమంగా లేదు. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి మంచినీటిని తెచ్చుకుంటున్నారు.

బాపట్ల పరిస్థితి ఇలా

బాపట్ల పట్టణ, మండలంలో 7 జిల్లా పరిషత్ హైస్కూల్స్, ఒక మున్సిపల్ హైస్కూల్, 5 ఎయిడెడ్ హైస్కూల్స్, రెండు ప్రభుత్వ పాఠశాలలు, మండలంలో అప్పర్‌ప్రైమరీ పాఠశాలలు 9, మండల ప్రాథమిక పాఠశాలలు 43, ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలు 9, ఎయిడెడ్ అప్పర్‌ప్రైమరీ పాఠశాల ఒకటి చొప్పున మొత్తం 103 పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 9,880 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే వీటిల్లో 61 పాఠశాలకు ప్రహరీలు లేవు. 25 పాఠశాలల్లో పై భాగంలో పెచ్చులూడి ప్రమాదభరితంగా మారాయి. 80 పాఠశాల వరకు వంటగదుల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. 15 పాఠశాలల్లో మరుగుదొడ్లలో నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం పంపిణీ



విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం ఇస్తున్న పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు సుబ్బారావు

పేరలి(కర్లపాలెం): విద్యార్థులు దాతల సహకారాన్ని వినియోగించుకోవాలని పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పీవీ సుబ్బారావు తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి ఇచ్చిన రూ.10వేల ఆర్థిక సహకారంతో మంగళవారం ట్రస్ట్ సభ్యులు విద్యార్థులకు గుగ్గిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు తిమ్మరాజు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రోజూ అదనపు పౌష్టికాహారంగా విద్యార్థులకు గుగ్గిళ్ళు బిస్కెట్లు, చిరుధాన్యాలు అందజేస్తామని చెప్పారు. ట్రస్ట్ సభ్యుడు బొమ్మనబోయిన సాంబయ్య, సురేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారు.

అల్లూరులో అగ్నిప్రమాదం



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సర్పంచి, అధికారులు

అల్లూరు(పిట్టలవానిపాలెం): అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని అల్లూరులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం అల్లూరు గ్రామానికి చెందిన బడుగు జీవన్ కుమార్ పూరింట్లో మంగళవారం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని అంచనా. సంఘటనా స్థలాన్ని గ్రామసర్పంచి బడుగు ప్రకాశరావు ,ఆర్ఐ స్వప్న, వీఆర్వో వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు.

జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా అఫ్సరున్నీసా



అఫ్సరున్నీసా

చందోలు(పిట్టలవానిపాలెం): జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా అఫ్సరున్నీసా ఎన్నిక కావడం అభినందనీయమని గ్రామసర్పంచి సుల్తానా అఫ్జల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమెను అభినందించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఉన్న అఫ్సరున్నీసా విద్యావంతురాలు కావడంతో డ్వాక్రా మహిళలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

టీడీపీకి గుణపాఠం తప్పదు

వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం



వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పిట్టలవానిపాలెం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని గోకరాజునల్లిబోయినవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కత్తిరించి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు చిరసాని నారపరెడ్డి స్వగృహంలో కేక్‌ను కత్తిరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన టీడీపీకి సరైన సమయంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దొంతిరెడ్డి కోటిరెడ్డి ,వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, గోపిరెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

చందోలులో శాంతియుత ర్యాలీ



చందోలు(పిట్టలవానిపాలెం): రాజమండ్రిలోని మసీదులో జరిగిన దుర్ఘటనకు నిరసనగా చందోలు గ్రామంలో ముస్లింలు మంగళవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దని వారు కోరారు. చందోలు సెంటర్ నుంచి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు షేక్‌బాజీ, రహీమ్, అహ్మద్ హుస్సేన్, చందోలులోని అన్ని మసీదుల మత పెద్దలు,టీడీపీ నాయకులు మునీర్,అమీరుద్దీన్,అబ్దుల్ టిప్పీ,రియాజ్ అహ్మద్, ఫయాజ్ బేగ్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ఇందిరా యానాది కాలనీ



రోడ్డు లేక పల్లంలో ఉన్న ఇందిరా యానాది కాలనీ

రేపల్లె: వందేళ్లకు పైగా ఏర్పడిన కాలనీలో కనీస వసతులు లేక ఇందిరా యానాది కాలనీ వాసులు తీవ్ర ఇక్కట్లకు గురౌతున్నారు. తరాలు మారుతున్న వారితల రాతలు మాత్రం మారటం లేదు. తాలూకా వెనుకభాగంలో సుమారు ఎకరం స్థలంలో గుడెసెలు వేసుకుని జీవనం ప్రారంభించిన గిరిజన తెగకు చెందిన వారు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఏళ్ల గడిచేకొద్దీ కాలనీలో జనం పెరుగుతూ 125కు పైగా కుటుంబాలకు చేరి వందకు పైగా గుడెసెలు ఏర్పడ్డాయి. కనీసం మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేకపోవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో పాటు కాలనీ రోడ్డు కన్నా పల్లంగా ఉండటంతో చిన్నపాటి వర్షానికే కాలనీలోని ఇళ్లల్లోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు కాలనీలో మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీలు గుప్పిస్తూ ఎన్నికలు అయిపోయిన తరువాత తమ సమస్యలను పరిష్కరించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు పక్కా గృహాలు కట్టించాలని కాలనీ వాసులు కోరుచున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ఎఎస్ఎన్వీ మారుతీదివాకర్ మాట్లాడుతూ కాలనీ వాసులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

గుంటూరు | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండి, క్యూలు వెలుపలకు వచ్చాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – 05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

జీజీహెచ్ వైద్యసేవలు

10వ నంబర్ గది – గుండెజబ్బులు
20వ నంబర్ గది – మూత్రపిండవ్యాధులు
26వ నంబర్ గది – యూరాలజీ
4వ నంబర్ గది – ఎక్సరేపరీక్షలు
24వ నంబర్ గది – రక్తపరీక్షలు
12వ నంబర్ గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నంబర్ గది – ఓపీ(ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు రాస్తారు). డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ పాదిల ప్రసాద్ సూపర్‌స్పెషాలిటి అండ్ ట్రామాసెంటర్(కొత్తబిల్డింగ్) ఫస్ట్ ఫ్లోర్‌లో గుండె ఆపరేషన్లు (బైపాస్‌సర్జరీలు) చేయాల్సిన రోగులకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు చేస్తారు.

బుధవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6 గంటలకు, సీట్లు 26 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 8.15 గంటలకు, సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (గరుడ) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 0 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలకు, సీట్లు 43 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలకు, సీట్లు 26 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలకు, సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలకు, సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 35 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 35 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (సూపర్ లగ్జరీ) రాత్రి 10.15 గంటలకు, సీట్లు 33 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు సీతానగరం వద్ద మంగళవారం 1,016 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 720, బ్యాంక్ కెనాల్‌కు 50, నిజాంపట్నం కాల్వకు 51 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం మంగళవారం 541.30 అడుగుల వద్ద ఉంది. ఇది 191.0469 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,354 ఎడమకాలువకు 7,029, ఎస్‌ఎల్‌బీసీకి 2,200, లాసెస్ 110 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 18,693 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయంకు 1,167 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం 869.80 అడుగుల వద్ద ఉంది. ఇది 140.9890 టీఎంసీలకు సమానం.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌లో మంగళవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.400, గరిష్ట ధర రూ.700, మోడల్ ధర రూ.550 పలికింది.

పసుపు ధరలు

దుగ్గిరాల : స్థానిక పసుపు మార్కెట్ యార్డులో మంగళవారం 176 బస్తాల పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.5,400. గరిష్ట ధర రూ.6,850. మోడల్ ధర రూ.6,850 పలికింది. కాయ కనిష్ట ధర రూ.5,400. గరిష్ట ధర రూ.6,850. మోడల్ ధర రూ.6,850 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	08	సొర	8, 12
వంకాయ	18, 24	పొట్ల	18,20
బెండ	24	పెద్ద చిక్కుళ్లు	38, 46
మిర్చి	24, 26	చామ	35
కాకర	25, 37	కంద	30
బీర	28	బీట్‌రూట్	25
క్యాలీఫ్లవర్	15, 20	కీర	17
క్యాబేజి	14	ఫ్రెంచిబీన్స్	38
క్యారెట్	49	క్యాప్సికం	45
దొండ	15	అల్లం	44
బంగాళదుంప	16	మునగ(ఒకటి)	10,15
ఉల్లిపాయలు	42, 44	చిలగడ దుంప	20
గోరుచిక్కుళ్లు	26	పండుమిర్చి	35
దోస	20		

–కొరిటెపాటు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	94, 102, 113
చికెన్ విత్ స్కిన్	:	182
చికెన్ స్కిన్‌లెస్	:	192

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.75

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

33.0°/15.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

ఢిల్లీకి చేరిన యడవల్లి భూముల వ్యవహారం

యడవల్లి దళిత, గిరిజన భూముల వ్యవహారం జాతీయ ఎస్టీ కమిషన్ ముంగిటకు చేరింది.. దశాబ్దాల క్రితం దళిత, గిరిజన వర్గాలకు పంపిణీ చేసిన భూమి ఆ వర్గాలకే చెందాలని.. భూములను కాజేసేందుకు కుట్ర జరుగుతుందని ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది.. దీంతో ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని రికార్డులతో ఈ నెల 3 తేదీన ఢిల్లీలోని కమిషన్ ముందు హాజరుకావాలని గుంటూరు జిల్లా కలెక్టర్‌తోపాటు రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, అగ్రికల్చరల్ అండ్ కోఆపరేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ అయ్యాయి.



యడవల్లి భూములు పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్, నాయకులు (ఫైల్)



ఎస్టీ కమిషన్ జారీ చేసిన నోటీసు

చిలకలూరిపేట:

చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామంలో సాంఘిక సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని 250 మంది నిరుపేద దళిత, గిరిజన రైతులకు అప్పటి ప్రభుత్వం 1975 జనవరి 19న సర్వే నంబర్ 381లో 416. 50 ఎకరాల భూమిని పంపిణీ చేసింది. లబ్ధిదారులందరికీ కలిపి ఏకపట్టాగా ఆ భూమిని అందజేయటంతో వారంతా 1976లో యడవల్లి వీకర్స్ సెక్షన్ ల్యాండ్ కాలనైజేషన్ సొసైటీగా ఏర్పడి సాగు చేసుకుంటున్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే, నేటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్ చొరవతో రూ.3.20 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకం ఏర్పాటైంది. దళిత, గిరిజనలు సాగు చేసుకుంటున్న ఆ పొలాల్లో దాదాపు రూ. రెండు వేల కోట్ల విలువ చేసే బ్లాక్ పెరల్ గ్రానైట్ ఉన్నట్లు తెలియటంతో రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయి.

- నేడు విచారించనున్న ఎస్టీ కమిషన్
- ఉన్నతాధికారులకు నోటీసులు

సొసైటీ రద్దు చేయించి..

మంత్రి తలుచుకున్నదే తడువుగా ఈ భూముల్లో ఉప్పు సాంద్రత ఎక్కువగా ఉందని, సాగుకు యోగ్యమైనవి కావని వ్యవసాయ అధికారులు, నిబంధనల ప్రకారం యడవల్లి సొసైటీ నిర్వహణ జరగటం లేదని సొసైటీ రద్దు చేస్తున్నట్లు జిల్లా సహకార శాఖ అధికారులు నివేదిక ఇచ్చారు. ఫిబ్రవరి 2015న దళితుల పట్టాలు గుట్టుచప్పుడు కాకుండా రద్దు చేశారు.

వెలుగులోకి తెచ్చిన 'సాక్షి'

దళిత గిరిజనులకు సంబంధించిన భూమిలో విలువైన గ్రానైట్ నిక్షేపాలు ఉన్న విషయాన్ని గుర్తించిన మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తన కంపెనీల్లో పనిచేసే సిబ్బంది పేరున మైనింగ్ నిర్వహించేందుకు దరఖాస్తులు చేయించిన విషయాన్ని 'సాక్షి' పత్రిక వెలుగులోకి తెచ్చింది. 'బంగారం పండుతుంటే ఉప్పు నేలంటున్నారు' శీర్షికన గతేడాది జనవరి 22న సాక్ష్యాధారాలతో సహా ప్రచురించింది. దీంతో ఈ భూముల విషయమై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోపాటు వామపక్ష పార్టీ నాయకులు, దళిత సంఘాల నాయకులు ఆ భూములను పరిశీలించి బాధిత దళిత, గిరిజన రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.


రెండు కమిషన్లకు ఫిర్యాదు



బాధిత రైతుల్లో దళితులతోపాటు ఎస్టీలు ఉండటంతో ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. దీంతో కమిషన్ విచారణ చేపట్టింది. ఎస్టీ కమిషన్‌తో పాటు ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ విచారణ కూడా త్వరలో ప్రారంభం కానుంది. దళిత, గిరిజనుల భూములు కాజేయాలని చూడటం అన్యాయం.

– కోడూరి నారాయణరావు,
అధ్యక్షులు ఫోరం ఫర్ సోషల్ జస్టిస్

అండగా ఉంటాం..



మంత్రి ఆయన అనుచరులు పేద ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములను కాజేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటాం. బాధితులకు అండగా ఉంటాం. ఈ విషయంలో న్యాయ పోరాటం చేయటంలో ఎంతదూరం వెళ్లేందుకైనా వెనుకాడేది లేదు.

– అడుసుమల్లి ప్రతాప్‌కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త
కార్యదర్శి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు

మహిళ మెడలో గొలుసు చోరీ

కారంపూడి: కారంపూడిలో మంగళవారం మహిళ మెడలో బంగారు గొలుసును దొంగలు లాక్కెళ్లారు. స్థానిక ఎన్ఎస్పీ కాలనీ వద్ద సెయింట్ జాన్స్ స్కూలు ఎదురుగా దేవరకొండ అంకమ్మ బడ్డీ కొట్టు నిర్వహిస్తోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చారు. వారిలో ఒకడు సిగరెట్లు ఇవ్వమని వంద రూపాయల నోటు ఇచ్చాడు. సింగరెట్లు ఇస్తుండగానే ఆమె మెడలో వున్న నాంతాడు(మూడుసవర్లు)ను లాక్కుని అప్పటికే స్టార్ట్ చేసి సిద్ధంగా ఉన్న బైక్‌పై ఎక్కి పరారయ్యారు. ఆమె కేకలు పెడుతూ పక్కనే పోలీస్ స్టేషన్ వరకు వెంటపడింది. సీఐ నరసింహారావు, ఎస్ఐ మురళి బాధితురాలి నుంచి వివరాలు తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిపోయిన బాలుడు ప్రత్యక్షం



బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు

పెదకాకాని: పెదకాకాని తోటలో తప్పిపోయిన బాలుడు ప్రత్యక్షమయ్యాడు. విజయవాడ కృష్ణలంకకు చెందిన చిల్లా వరలక్ష్మి కుమార్తె పావని, కుమారుడు బాలముకుందను వెంటపెట్టుకొని సోమవారంతోటలో జరిగే ప్రార్థనలకు రాగా బాబు తప్పిపోయిన సంగతి విదితమే. ఎస్ఐ సత్యనారాయణ నేతృత్వంలో సీసీ కెమెరాలపై దృష్టి పెట్టారు. బాబును తీసుకుని గుర్తుతెలియని వ్యక్తులు అక్కడక్కడే తిరుగుతున్నట్లు కెమెరాల్లో రికార్డు అయింది. మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు బాబును అక్కడే వదిలి వెళ్లడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు అప్పగించారు. తల్లిదండ్రులను పిలిచించి బాలుడిని అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో మానవాళి రక్షణ

రైతు శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్



ప్రసంగిస్తున్న ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్,

ఏఎన్‌యూ:ప్రకృతి వ్యవసాయంతో మానవాళిని, పర్యావరణాన్ని ప్రమాదాల నుంచి రక్షించవచ్చని ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ తెలిపారు. ఏపీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం పాలేకర్ పలు అంశాలపై సూచనలిచ్చారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ పద్ధతులు, ఆధునికత వల్ల వాతావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని చెప్పారు. రసాయన ఎరువులు వాడిన పంటల ఉత్పత్తులు తిన్న మనుషులు, గడ్డి తిన్న పశువులు, జంతువులు కూడా అనేక అనారోగ్యాలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయన ఎరువులు తయారు చేసే పరిశ్రమలు విషతుల్యమైన, ప్రమాదకరమైన వాయువును విడుదల చేస్తున్నాయని పేర్కొన్నారు. భూతాపం (గ్లోబల్‌వార్మింగ్) వల్ల కిరణాలు పరివర్తనం చెంది ఉష్ణోగ్రతల్లో అనూహ్యమార్పులు వస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు ప్రకృతి వ్యవసాయమే శరణ్యం అన్నారు. భూమి విలువల భూసారంపై ఆధారపడి ఉంటుందని, భూసారం ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు.

ఆవులపేడతో అత్యుత్తమ సంవర్ధకం...

దేశీయ ఆవులపేడ సూక్ష్మజీవుల అత్యుత్తమ సంవర్ధకమని తెలిపారు. పంట అవశేషాలు ఏరూపంలో అందుబాటులో ఉన్న వాటిని తగులబెట్టకుండా ఆచ్ఛాదనం చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయంలో మొక్క పోషణకు, ఎదుగుదలకు కావాల్సిన ఎన్నో పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. పంట, లేక పండ్ల చెట్ల ఎదుగుదలకు కావాల్సిన అన్ని పోషకాలన్ని హ్యూమస్ (కుళ్ళిపోయిన స్థావరపు గుజ్జు) ఉంటాయని తెలిపారు. మొక్క ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా పోరాడి నిలువగలిగే సామర్థ్యన్ని హ్యూమస్ ఇస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఆశ్యకత ఎంతైనా ఉందన్నారు.

మొక్కకు రోగ నిరోధక శక్తిని కలిగించి భూసారాన్ని పెంపొందించడానికి హ్యూమస్ దోహదం చేస్తుందని, రసాయన, సేంద్రీయ వ్యవసాయాన్ని తిరస్కరించారు. కేవలం జెడ్‌బీఎన్‌ఎఫ్ (జీరోబడ్జెట్ స్పిచ్యువల్ ఫార్మింగ్) ద్వారానే మనకు కావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు పొందగలుగుతామన్నారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, జేసీ–2 ముంగా వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు విజయభారతి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యో.. తాబేళ్లు !



మచిలీపట్నం: మండలంలోని మంగినపూడి బీచ్ వద్ద ఐదు తాబేళ్లు మృతిచెంది మంగళవారం నిర్జీవంగా దర్శనమిచ్చాయి. ఒకే రోజులో సముద్రం నుంచి అన్ని తాబేళ్లు మృతి చెంది ఒడ్డుకు కొట్టుకురావడం చూపరులను కలచివేసింది. బీచ్ వద్ద ఆహ్లాదంగా గడిపేందుకు వస్తున్న పర్యాటకులు వాటిని చూసి అయ్యో.. అంటూ విచారం వ్యక్తం చేశారు.

-ఫొటోలు, అజీజ్, సాక్షి ఫొటో గ్రాఫర్ మచిలీపట్నం

శివగిరిని సందర్శించిన బౌద్ధ భిక్షువులు



శివలింగాన్ని సందర్శిస్తున్న బౌద్ధ భిక్షువులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):శ్రీవాగ్దేవి జ్యోతిర్లింగ క్షేత్రం (శివగిరి)ని మంగళవారం టిబెట్, కర్ణాటకకు చెందిన పది మంది బౌద్ధ భిక్షువులు సందర్శించారు. శివగిరిపై ఉన్న 36 అడుగుల పంచముఖ శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. భారతదేశ యాత్రలో భాగంగా వీరు శివగిరిని సందర్శించినట్లుగా శివగిరి క్షేత్ర వ్యవస్థాపకుడు మల్లిఖార్జునశర్మ తెలిపారు.

కేఎల్‌యూ ఆచార్యునికి పురస్కారం



మహ్మద్ ఆలీ హుస్సేన్

విజయవాడ:కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగంలో పని చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ ఆలీహుస్సేన్ బెస్ట్ కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ అవార్డు సాధించారు. ఈ అవార్డును అసోసియేషన్ ఆఫ్ సైంటిస్ట్స్ డెవలపర్స్ అండ్ ఫ్యాకల్టీస్ గ్లోబల్ సంస్థ గోవాలో గత డిసెంబర్ 30వ తేదీన ప్రదానం చేశారు. ఈ అవార్డుకు దేశ వ్యాప్తంగా 1346 మంది దరఖాస్తు చేసుకోగా 34 మందిని ఎంపిక చేశారు. ఏపీ నుంచి కేవలం ఒకే ఒక్క ఆచార్యునికి అవార్డు లభించింది. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ సాఫ్ట్‌వేర్‌లో పరిశోధన విభాగంలో వినూత్న సేవలందించి నందుకు గాను ఆయనకు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మంగళవారం కోనేరు లక్ష్మయ్య మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు మహ్మద్ ఆలీ హుస్సేన్‌కు అభినందనలు తెలిపారు.

ఆకట్టుకున్న త్యాగరాజ కృతులు



త్యాగరాజ కృతులు ఆలపిస్తున్న శ్రీవిద్య

విజయవాడ కల్చరల్: సంగీత సన్మండలి, ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధనా ఉత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం అండవిల్లి శారద వీణతో సంగీత కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వడ్లమాని రామమోహన్, ఐశ్వర్య, టి. చిదంబరి, సాయితరణ్, రాగం పూడి అమూల్య, పప్పు సదాశివశాస్త్రి చివుకుల ఉష, అంజనా సుధాకర్ గానం చేసిన త్యాగరాజ కృతులు ఆకట్టుకున్నాయి. సంస్థ కార్యదర్శి మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ 6 వ తేదీ ఉదయం త్యాగరాజస్వామి నగర సంకీర్తన, 7 వ తేదీ పంచరత్న కృతుల గోష్టిగానం ఉంటుందని తెలిపారు. కార్యమంలో సన్మండలి అధ్యక్షుడు పెమ్మరాజు సూర్యారావు, సంస్థ సభ్యులు గండూరి రమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ తలాక్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

ముస్లీం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్



లబ్బీపేట(విజయవాడతూర్పు): భారత రాజ్యాంగానికి, ఇస్లామియా షరియత్‌కు త్రిబుల్ తలాఖ్ బిల్లు విరుద్ధమని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్ తెలిపారు. లబ్బీపేటలోని తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 25కు వ్యతిరేకమని, సుప్రీంకోర్టు ఇచ్చిన త్రిబుల్ తలాఖ్ తీర్పుకు విరుద్ధంగా ఉందని చెప్పారు. షరియత్ ప్రకారం ఈ బిల్లు ఉందని చెబుతున్న ప్రభుత్వం, బిల్లును రూపొందించే సమయంలో ముస్లిం మేధావులను, విద్యాంసులను, ధార్మిక పండితులను కూడా సంప్రదించకుండా అనాలోచితంగా పార్లమెంటులో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ నిపుణుల అభిప్రాయాల ప్రకారం ఆర్టికల్ 14, 15, 25కు కూడా ఈ బిల్లు వ్యతిరేకమన్నారు. ప్రభుత్వం షరియత్‌లో జోక్యం చేసుకోకుండా ఉండాలని, ఈబిల్లును ముందుకు తీసుకెళ్లకుండా వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో బుధవారం ప్రవేశ పెట్టనున్న బిల్లుకు ప్రతిపక్షాలు, రాష్ట్రంలోని పార్టీలు వ్యతిరేకించాలని కోరారు.

బర్ధన్ స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



ఏబీ బర్ధన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కె.రామకృష్ణ, జల్లి విల్సన్ తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్):లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు కృషిచేసిన దివంగత నేత ఏబీ బర్ధన్ స్ఫూర్తితో భవిష్యత్‌లో ఉద్యమాలు చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. దాసరి భవన్‌లో సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఏబీ బర్ధన్ ద్వితీయ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్, ఏఐటీయూసీ, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బర్ధన్ ఎనలేని సేవలందించారని కొనియాడారు. విద్యార్థి దశలోనే స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారన్నారు. నాగపూర్ శాసనసభ్యుడిగా ఎన్నికై అసెంబ్లీలో పేదల సమస్యలపై అప్పటి ప్రభుత్వాలను నిలదీశారని పేర్కొన్నారు. నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రమంత్రులే అంబేడ్కర్‌ను అవమానిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాదానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మతోన్మాదశక్తులను తిప్పికొట్టేందుకు వామపక్షాలు, ప్రజాసంఘాలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఓబులేసు, మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి.దుర్గా భవానీ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.వనజ, తదితరులు పాల్గొన్నారు.

సీవీ సాహిత్యంలో అనేక కోణాలు

సాహితీవేత్త కొత్తపల్లి రవిబాబు



ప్రసంగిస్తున్న కొత్తపల్లి రవిబాబు

వన్‌టౌన్ :సమకాలీన వ్యవస్థలోని నేడు ప్రజలెదుర్కొంటున్న అనేక సామాజిక రుగ్మతలను సీవీ సాహిత్యం ఆవిష్కరిస్తుందని ప్రముఖ సాహితీవేత్త కొత్తపల్లి రవిబాబు తెలిపారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో సివి (చిత్తజల్లు వరహాలరావు) సాహిత్య సమీక్ష మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ సివీ తన సాహిత్యంలో భారతదేశ వ్యవస్థలోని అనేక కోణాలను ఆవిష్కరించారని చెప్పారు. ముఖ్యంగా మతమౌఢ్యాన్ని, వామపక్ష ఉద్యమాల అవసరాన్ని ఆయన ప్రత్యంగా తన గ్రంథాల్లో వివరించారని పేర్కొన్నారు. సివీ తన సాహిత్యం ద్వారా సమాజాన్ని జాగృతం చేసేందుకు నిరంతరం శ్రమించారని చెప్పారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య ఎస్.అంజయ్య మాట్లాడుతూ ఏ సంస్థ సహకారం లేకుండా నాలుగున్నర దశాబ్దాల పాటు సాహిత్యం ద్వారా ఉద్యమాన్ని నడిపిన ఒంటరి పోరాటయోదుడు సివీ అని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రజాశక్తి సాహితీ సంస్థ సంపాదకురాలు ఉషారాణి మాట్లాడుతూ సివీ భౌతిక, హేతువాదే కాకుండా వామపక్ష అభిమాని అన్నారు. సివీ సతీమణి భారతీ మాట్లాడుతూ సివీ వామపక్షాలు అన్ని ఐక్యంగా కొనసాగాలని ఆకాంక్షించారని చెప్పారు. సొసైటీ కార్యదర్శి లక్ష్మయ్య స్వాగతం పలకగా మాజీ అధ్యక్షుడు బెల్లం బాబ్జీ, సివీ తనయుడు ఉదయ్‌భాస్కర్ తదితరులు ప్రసంగించారు.

ఆలోచింపజేసే రచనలు అవసరం....

సమాజాన్ని ఆలోచింపజేసే రచనలు మరిన్ని రావాలని ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా రచయిత శ్రీనివాస్ ఊడిగ రచించిన 'ది థింకింగ్ హార్ట్' ఆంగ్ల రచన ఆవిష్కరణ మంగళవారం నిర్వహించారు.

పుస్తకం హస్తభూషణం

రండి రండి రండి..మీ నేస్తం పిలుస్తోంది. పుస్తక మహోత్సవంటూ బెజవాడ నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో విజ్ఞానగని కొలువుదీరింది. చరిత్ర పుటలను దారంగా చేసి సాహిత్య సౌరభాలను మల్లెలుగా కట్టి ఆధ్యాత్మిక పరిమళాలను మాలగా మార్చి పుస్తక ప్రేమికుల మెడలో అందంగా అలంకరిస్తోంది. సాంకేతిక విప్లవంలో పుస్తకాలు బరువైన వేళ.. పిల్లలకు కాస్తంత కమ్మని కథలు చెప్పి కమనీయమైన అనుభూతినిస్తానంటూ అక్కున చేర్చుకుంటోంది. వంటింటి చిట్కాలా..ఇవిగో ఈ పుస్తకంలో ఉన్నాయి చూడు.. సౌందర్యానికి మెరుగులా.. ఇదిగో ఈ పేజీ తిప్పి చూడు అంటూ మగువలను మంత్రముగ్ధులను చేస్తోంది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు కొన్ని వేల పుస్తకాలతో కొలువై.. విజ్ఞానానికి నెలవై మహోత్సవంలా సాగిపోతోంది.



రచయితలచే నిర్వహిస్తున్న స్టాల్ — **స్టాల్ నం 161**

విజయవాడ కల్చరల్: ఈ స్టాల్‌ను రచయితలే నిర్వహిస్తారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం బాధ్యత వహిస్తోంది.. ఎటువంటి లాభాపేక్ష లేకుండా పుస్తకాలు విక్రయిస్తారు. రచయితలు తాము ప్రచురించుకున్న పుస్తకాలను ఇక్కడ విక్రయించుకోవచ్చు. ప్రతి రచయితా తొలుతగా ఐదు ప్రతులు, అటు తరువాత దామాషా పద్ధతిలో విక్రయించుకోవచ్చు. రచయితలు తమ స్వీయ రచనలు మాత్రమే విక్రయించుకోవాల్సి ఉంటుంది. వివరాలకు కార్యదర్శి కృష్ణాజిల్లా రచయితల సంఘం 9440 172 642 సంప్రదించాలి.



సంస్కృత భారతి స్టాల్ — **స్టాల్ నం 163**

ఇక్కడ కేవలం సంస్కృత భాషకు సంబంధించిన పుస్తకాలు మాత్రమే లభిస్తాయి. తొలి పాఠాల నుంచి పూర్తిగా సంస్కృతంలో మాట్లాడటం, చదవటం వంటి పుస్తకాలు అమ్ముతారు. నగరానికి చెందిన వారెవరైనా వయసుతో నిమిత్తం లేకుండా సంస్కృతం చదవాలన్నా, మాట్లాడాలన్నా సత్యనారాయణపురం శివరావు వీధిలోని సంస్కృత భారతి కార్యాలయంలో ఉచితంగా శిక్షణనిస్తారు. వివరాలకు డాక్టర్ ఉపద్రష్ట వేంకట రమణమూర్తి 98 484 44 906లో సంప్రదించవచ్చు



గురు విశ్వస్ఫూర్తి స్టాల్ — **స్టాల్ నం 189**

దేశంలో స్వామి వివేకానంద వంటి మహనీయులు యువతను మేల్కొల్పారు. విశ్వస్ఫూర్తి యువత కోసం అనేక పుస్తకాలను రచించారు. మానవ విలువలతోకూడిన జీవితం సాగించటం ఎలా అనే అంశాలను వివరించారు. దీంతోపాటు ఆధ్యాత్మిక చింతనతో బతకాలంటూ తన పుస్తకాల ద్వారా చెప్పారు. ఇలాంటి పుస్తకాలు దాదాపు 30కిపైగా బుక్ స్టాల్‌లో ఉన్నాయి.



అన్ని రకాల సాహిత్యం — **స్టాల్ నం 117-121**

చాలా కాలం వెనక్కు వెళితే ప్రతి ఇంటిలో గ్రంథాలయం ఉండాలనే సంకల్పంతో కొందరు మహనీయులు ఎమెస్కో సంస్థను స్థాపించారు. 3 రూపాయలకే అపూర్వ సాహిత్యం లభించేది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తోంది ఎమెస్కో బుక్ హౌస్. ధీరూబాయి అంబానీ, పీవీ నరసింహారావు వంటి విజేతల జీవిత చరిత్రతోపాటు వేదాలు, ఉపనిషత్తులు ఇక్కడ లభిస్తాయి. క్రీడాభిరాం, ఆముక్తమాల్యద, కళా పూర్ణోదయం, శృంగార నైషధంతోపాటు 30కి పైగా ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు ఇక్కడ లభిస్తాయి.

చట్టాలు సరే.. అమలేదీ?

- తెలుగు భాష విషయంలో పాలకులను ప్రశ్నించాలి
- శాసనమండలి సభ్యుడు డొక్కా

విజయవాడ కల్చరల్: తెలుగు భాషా వికాసానికి పాలకులు కృషి చేయాలని శాసన మండలి సభ్యుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. మంగళవారం సీవీ.సాహిత్యవేదికపై 'తెలుగు భాషా – వికాసం' అంశంగా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాణిక్యప్రసాద్ మాట్లాడుతూ చట్టాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. పాలకుల మాటలు నమ్మశక్యంగా ఉండవని, భాషకు సంబంధించి వారిని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



ప్రసంగిస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్, వేదికపై సామల రమేష్‌బాబు, వాసిరెడ్డి నవీన్ తదితరులు

నిజానికి బడుగు బలహీన వర్గాలలోనే తెలుగు బతికి ఉందని, తెలుగు భాష గురించి ఉద్యమాలు చేసేవారు తమ సంతాన్ని ఆంగ్లంలోనే మాధ్యమంలోనే చదివిస్తున్నారన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న అమ్మనుడి సంపాదకులు సామల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలు మాట్లాడే భాషలోనే పాలన ఉండాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి చేయాలన్నారు. (తెలుగు భాషా వికాసం– జర్నలిజం చేయూత) అంశంగా చోరగుడి జాన్సన్, (తెలుగు భాషా వికాసంలో సాహిత్యం పాత్ర) కథా వార్షిక సంపాదకుడు వాసిరెడ్డి నవీన్, (గ్రంథాలయాల పునరుద్ధరణ–ఆవశ్యకత) రావి శారద, (తెలుగు భాష– శాసన సాహిత్యం) డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, (పాఠ్యాంశాలలో తెలుగు) విద్యావేత్త బండ్ల మాధవరావు తదితరులు ప్రసంగించారు.

నేడు 'టీన్స్, పిల్లల పెంపకం -ఒక కళ' పుస్తకావిష్కరణ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రముఖ పిల్లల మానసిక వైద్య నిపుణుడు ఇండ్ల విశాల్‌రెడ్డి, ప్రసిద్ధ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ సంయుక్తంగా రచించిన 'టీన్స్, పిల్లల పెంపకం– ఒక కళ' పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించనున్నారు. స్వరాజ్య మైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు నవసాహితీ బుక్‌హౌస్ ప్రతినిధి కే రవి తెలిపారు. గౌరవ అతిథిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ బీ ఉదయలక్ష్మి, ప్రముఖ మానసిక వైద్యుడు ఇండ్ల రామసుబ్బారెడ్డి పాల్గొననున్నట్లు వెల్లడించారు. సాయంత్రం 7 గంటలకు జరిగే ఈ పుస్తకావిష్కరణ సభలో పేరెంటింగ్ స్కిల్స్‌పై టాక్‌షో, తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- మధ్యాహ్నం 3 గంటలకు 'సాహితీ సృజనలో స్త్రీలు' అంశంపై సదస్సు సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు తెలుగు భాషా చరిత్ర, శత వసంతాల తెలుగు కథ, మహాభారత చరిత్రం, విశ్వకథా శతకం పుస్తకాల ఆవిష్కరణ సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 7 గంటలకు 'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తక ఆవిష్కరణ సీవీ సాహిత్య వేదికపై నిర్వహిస్తారు.
- సాయంత్రం 8 గంటలకు 'మొఖామి' సైకబాబా పుస్తకావిష్కరణ కార్యక్రమం సీవీ సాహిత్యీ వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు చిత్రాల ఆధారంగా కథ రచన పోటీ (7 నుంచి 10వ తరగతి వరకూ) అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై నిర్వహిస్తారు.

విజయవాడ(వన్‌టౌన్)

కథ చెపుతాను ఊ కొడతారా.

స్టాల్ నెం 84


విజయవాడ కల్చరల్: పిల్లలకు సాహిత్యాన్ని పరిచయం చేసేందుకు రాష్ట్ర గ్రంథాలయ శాఖ ప్రయత్నాలు చేస్తోంది. అందుకు స్వరాజ్యమైదానాన్ని సాధనంగా ఎంచుకుంది. అడిగిన సందర్భాన్ని బట్టి నిర్వాహకులు కథను వినిపిస్తారు. ఇందులో దాదాపు 80కిపైగా అంశాలుంటాయి. కథల గురించి వివరించటం, చదవటం పట్ల ఆసక్తిని కలిగించటం గ్రంథాలయ శాఖ ఉద్దేశం.



కథ చెపుతానూ ఊ.. కొడతారా స్టాల్‌లో కథ వినిపిస్తున్న నిర్వాహకుడు

పుస్తకాల హుండీ

11వ తేదీ దాకా నిర్వహించే పుస్తక మహోత్సవంలో షాప్ నం 84లో పుస్తకాల హుండీ నిర్వహిస్తున్నామని, ఎవరైనా ఇక్కడ తమ వద్ద ఉన్న పుస్తకాలు అందించవచ్చని పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు పీ.పార్వతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని గ్రంథాలయాలకు అందిస్తామని వెల్లడించారు. రచయితలు, ప్రచురణకర్తలు తమ రచనలను అసిస్టెంట్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలని స్టాల్ సూచించారు. వీటిని పుస్తక మహోత్సవం అనంతరం మంగళగిరిలోని సంస్థ కార్యాలయంలో అందించాలని సూచించారు.





Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...


గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..




బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు

అలుపెరు
అడుగ


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ

సమస్య

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య

"నేను పుట్టు గుడ్డివాడిని. జ
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ
సామి గొంతు వింటే సాలనుకున్నా
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ
ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అ
చెందిన దేశయ్య తన సంతోషాన్ని
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు
నేత కోసం ఎదురు చూస్తున్నాడు..
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు
ఆనందానికి లోనయ్యారు.



...దంపప్పను స్వీకరిస్తూ..



ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..



అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న



...లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

● ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

● మమతానురాగం



జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

...సంతోషం!



...జనాల బాధల్ని తెలుసు... వస్తా ఉండాడని ...డలేను. కనీసం ఆ ... కానీ అన్న నన్ను తాకి ...గోగులు అడిగినాడు. ...అంటూ వాల్మీకిపురానికి ...వ్యక్తంచేశారు. ఆయన ... పక్కన నిలబడి జన ... ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో...కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

EDUCATION

■ఎటువంటి విద్యార్హతలేనివారు డైరెక్టుగా 10th ఇంటర్, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc (All Groups) ITI, TTC పాస్‌గ్యారంటీ శిక్షణ. డిగ్రీ (Dis) ఆంధ్రా యూనివర్శిటి ఒన్ సిట్టింగ్ Ph: 83741 44707 [G-676341]

■జనవరి 18 డిగ్రీ(Dis)తో ఆంధ్రా యూనివర్శిటి OneSitting/పూర్వవిద్యలేకండా 2 1/2 సం॥రాల B.Sc, B.Com, BA, B.Techలను ఒకే సం॥లో ఇంటర్,10thలనుపాస్‌తో పొందుటకై.9346446079 [G-676338]

■డిసెంబర్ బ్యాచ్‌తో One Sitting లోను/2½ సం॥లోను Dis/FailవారుBTech,BSc,BCom MBA,DEdలను, ఒకేసం.లో ఇంటర్,10thలను పాస్‌తోపొందుటకై శ్రీసత్యసూర్య9346446079 [G-676309]

■Inter/Degree One Sitting Direct 10th, B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & PG. Cont : 8184804474,9703811166 . [P- 146]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-691]

REALESTATE

FLAT FOR SALE

■గుంటూరు విద్యానగర్ 1వ లైను Exten వైశ్యా బ్యాంక్ కాలని 3వ లైన్‌లో నూతన Super లగ్జరి 3BHK 3FLATS(1212) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకమునకు కలదు. Ph: 77026 88899 [G-682]

■గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250Sft గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగినది. Bank లోన్ సౌకర్యం మరియు తియ్యని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ అండ్ డెవలపర్స్. Ph: 9346441024 [G-661]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

PLOT FOR SALE

■నరసరావుపేట-కోటప్పకొండ మిన్నెకల్లు దగ్గర ఓపెన్ ప్లాట్లు & 133చ॥గ॥లో 30అx 40అ కొలతలతో ఇంటి నిర్మాణాలు JNTU రాకతో అద్దె నివాసాలకుడిమాండ్.కొనదలచినవారు.6281102449 [G-161]

LEASE WANTED

■స్పోర్ట్స్ అకాడమి నిమిత్తము పలకలూరు రోడ్డు రింగ్‌రోడ్డు, అమరావతి రోడ్డు పరిసర ప్రాంతములలో 4ఎకరములు లీజుకు కావలెను. సంప్రదించండి. 99485 25695, 91007 71634 [G-676418]

SERVICES

AGRI BUSINESS

■పెట్టుబడి మాది. ఆదాయం మీది. మంచి నాణ్యత గల సేంద్రీయ (ఆర్గానిక్) ఎరువులు మార్కెటింగ్ ద్వారా ఆదాయం పొందండి. రైతు మిత్ర పాయింట్ కొరకు సంప్రదించండి. రైతుమిత్ర ఆర్గానిక్స్ ✆ 9121998277, 9121514173. [B-0886526]

BUSINESS OFFER

■Golden Opportunity for Investment. Double Your Amount in 6 to 9 Months. Land Security & Agreement. 100% Safe & Secure Investment 9396773456 [G-676395]

■వయస్సుతో నిమిత్తం లేని ఎటువంటి పెట్టుబడి లేని బిజినెస్ చేయాలన్న ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి సువర్ణ అవకాశం. సంప్ర॥ 7989688520 [G-623]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V- 688774]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095 615131 [G-676396]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-676307]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆9948705090, 9160555654. [B-699561]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర॥ ✆ 95813 29448. [B-699562]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గెలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

HEALTH CARE

AYURVEDIC

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-684406]

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

WANTED

■మా హాస్పిటల్ నందు పనిచేయుటకు గార్డ్స్ పురుషులు/ స్త్రీలు, వార్డ్‌బాయిస్, OT టెక్నీషియన్స్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont: 94403 22231, 9100071370 [G-676421]

■ వెంటనే కావలెను. రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ITI ఎలక్ట్రికల్ అః 7th-PG. Ph: 79939 76590 [G-676398]

■ ప్రముఖ సెక్యూరిటి సంస్థ నందు గుంటూరు కాకుమాను,బోయపాలెం మంగళగిరి ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ఆఫీసర్,సూపర్‌వైజర్స్, సెక్యూరిటిగార్డ్స్ స్త్రీ/పు॥లు కావలెను. 87900 88786 [G-676340]

■ ప్లాస్టిక్, కాటన్,Tobaco, కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో కం॥ ఆపరేటర్స్, రిసెప్షనిస్టులు, సూ॥వైజర్స్, Accountant కలెక్షన్ బాయ్స్ Bank Jobs అః7th-PG 96528 47439 [G-676717]

■Gunturలో Master Minds Hostels నందు పనిచేయుటకు Male Hostel Incharges మరియు Asst. Hostel Incharges కావలెను. Salary మరియు Food and Accomidation కల్పించబడును. Master Minds, 3/11, Brodipata,Guntur. Cell: 89784 80429 [G-1010]

■గుంటూరులోని Master Minds నందు పనిచేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Qualification: 10th/ Inter/ Degree, Age 22 plus. Salary మరియు Food and Accomidation కల్పించబడును. Residentialగా ఉండవలెను. Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell: 92487 33329 [G-1006]

■Gunturలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/ Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. Cell: 91107 76118 [G-1013]



■Wanted Male HR Executive Qualification: MBA (HR)/MHRM or any Qualification with Relivent Experience. Ms. Office Knowledge is Must Working Plove Guntur Salary Will be Good. Master Minds, 3/11, Brodipata, Guntur. Cell: 89784 80429 [G-1007]

■ఆఫీసు నందు పనిచేయుటకు బాయ్స్ హెల్పర్స్ కావలెను. స్మార్ట్‌లైఫ్ జిమ్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. సంప్రః 95026 66637 [G-514]

■Wanted Male Store Keeper Qualification: B.Com with Ms. Office Knowledges Age Below 45, Place of Work Palakalur. Salary: 10000/-. Master Minds, 3/11, Brodipata, Guntur. Cell: 89784 80429 [G-1009]

■Night Driverలు కావలెను. మరియు కార్పెంటర్‌లు కావలెను. Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell: 70131 39681 [G-1008]

■గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లో గల ప్రముఖ లేడీస్ బ్యూటీ క్లినిక్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, బ్యూటీషియన్స్, హెల్పర్స్ (లేడీస్ మాత్రమే)కావలెను✆9295458759 [G-676716]

■జాబ్ లేక ఇబ్బంది పడుతున్న వారికి మా గ్లోబల్ కంపెనీలో తక్కువ టైంలో ఎక్కువ ఆదాయం సంపాదించుకునే అవకాశం. అః ఏదైనా డిగ్రీ.Ph: 8639467586, 7893842013 [G-1308]

■కాల్ సెంటర్‌లో కస్టమర్ కేర్ జాబ్స్ Age:19-30, Qul:ఇంటర్-PG జీతంః 9000p/m స్త్రీ/పురుషులు కావలెను. సంప్రదించండి. 97049 60166 [G-676420]

■ రాయల్ కన్సల్టెన్సీ వారు ఆఫర్ మీ ఇంటి వద్దనే ఉంటూ రికార్డ్ రైటింగ్ వర్క్స్ వ్రాస్తూ అధికంగా సంపాదించండి. వారం వారం పేమెంట్స్.Qlf.10th. Guntur✆ 7993027980 [G-676320]

■గుంటూరులో పనిచేయుటకు లేడిటెలికాలర్స్ కన్ఫర్మేషన్‌కు 40Nos కావలెను. అ:10th-డిగ్రీ, T:9:30AM - 5:30PM నోటార్గెట్స్ + స్పాట్ జాయినింగ్ ✆8297826966, 9160338259 [G-676299]

■విశ్వనాథ్ స్టూడియో అరండల్‌పేట 7వలైను మెయిన్‌రోడ్‌గుంటూరులోపనిచేయుటకుఫోటో షాప్ (సీనియర్ ఆపరేటర్స్ కావలెను) స్త్రీలకు ప్రాధాన్యత.హెల్పర్లుకావలెను✆9949929089 [G-676416]

■హాస్టల్‌లోనే వుంటూ 40 మంది పిల్లలకు వంట చేసే వంట మనిషి కావలెను. 45 సం॥లోపు వయస్సు వారు మాత్రమే అర్హులు. సంప్రదించండి. 94401 81403 [G-688]

■ప్రముఖ హాస్పిటల్ గుంటూరు నందు పని చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (MBA) మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను✆9100059706, 9100059705 [G-676383]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్ (34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]



■రియల్‌ఎస్టేట్ అంతం కాలేదు మళ్ళీ ఆరంభం. పెట్టుబడి లేకుండా ఆర్థికంగా ఎదుగుదలకు రియల్ ఎస్టేటు సరైనది. మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. సంప్ర॥ 95816 56095 [G-160]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు. ఉచితభోజన వసతి.అర్హతః10thఆపైన, వయస్సుః 18-30 సం॥ ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్రః 8125894085, 8142282564 [G-611950]

■గ్రామీణప్రాంతములో నివసించే యువతీ/యువకులకు ఉపాధితోకూడిన శిక్షణ తరగతులు ప్రారంభమైనవి.భోజనం&హాస్టల్‌వసతిఉచితంEdujobs academy pvt. ltd 9493920917, 7989581807 [G-676389]

■గుంటూరులోని బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, వెయిటర్స్, సప్లయర్స్ కావలెను. వసతి+భోజన సదుపాయం కలదు. సంప్ర॥ 7032784260 [G-500]

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీకి మీ ఇంటి వద్దనే పార్ట్‌టైం పోస్టల్ కవర్ల పై అడ్రస్ వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వారం పేమెంట్స్. సంప్రః రాజు. Ph: 99516 09949 [G-676337]

■మీ జిల్లాల్లోని ప్ర॥ ప్రై॥ LTD కం॥లకు సూ॥వైజర్స్, ప్యాకర్స్, ITI ఆల్‌ట్రేడ్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం + O.T కలదు. బో॥ 2 వేలు. రూం+భో॥ ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■ Work from Home. are you Looking for part time Jobs? Cont : ✆ 9985352849, 9985336827. [B-595830]

■ ట్రైనింగ్ విత్ ప్లేస్‌మెంట్. మా వద్ద A/cలు, సిసి టివి కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు ప్రింటర్స్, రిపేరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. రూం + భోజనం ఫ్రీ. ✆ 9160963361, 0866-6622218. [B-595831]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు ఆటో నగర్, మంగళగిరి, విజయవాడ మధ్య ప్రాంతాలలో 12, 8 గం॥ డ్యూటీ, వ॥ 45సం॥లోపు. Qly: 10thP/f. ✆ 9490248039, 9490380213. [B-595837]

■ ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■అతితక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి, కొత్త రికార్డ్స్ రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. ✆ 7702965741. [T-2611]

■ Autocad 2yrs Exp. Diploma / B.Tech, Civil 2 Yrs Exp. Degree B.Com 1yrs Exp. Send CVS with Photos. Mail ID: sschyd2@gmail.com ✆ 6281806127. [B-595843]

■అనంతపురం జిల్లాలో ప్రముఖ రెస్టారెంట్ / హోటల్‌లో పనిచేయుటకు వంట మాస్టర్లు, స్టాల్ బాయ్స్ కావలెను. రూమ్ + వసతి సౌకర్యం కలదు. 9441143515, 9885149928. [A-303]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇవేం సభలు

జిల్లాలో 'జన్మభూమి – మా ఊరు' గ్రామ సభలు టీడీపీ సమావేశాలను తలపించాయి. అనేకచోట్ల ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగింది. సభా వేదికలపై టీడీపీ నాయకుల హల్‌చల్ చేశారు. వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులను పక్కనబెట్టి అధికార పార్టీ నేతలు సభలు నిర్వహించారు. ఎక్కడికక్కడ జనం టీడీపీ నాయకులను, అధికారులను సమస్యలపై నిలదీశారు.

- టీడీపీ సమావేశాలను తలపించిన 'జన్మభూమి'
- ప్రొటోకాల్ పాటించని అధికారులు
- సభా వేదికపై టీడీపీ నేతల హల్‌చల్
- ఎమ్మెల్యేలు, ఎంపీల ఫొటోలు లేకుండానే ఫ్లెక్సీలు
- తాడేపల్లిలో వేదికపై టీడీపీ నేతలు, కింద అధికారులు కూర్చున్న వైనం
- వైఎస్సార్ సీపీ సర్పంచ్‌లకు అందని ఆహ్వానాలు
- మహిళా ప్రజా ప్రతినిధుల స్థానంలో వారి భర్తలు


తాడేపల్లి మండలం చిర్రావూరు సభలో వేదికపై ముందు వరసలో కూర్చున్న టీడీపీ నేతలు. వెనక కూర్చున్న అధికారులు

సాక్షి, గుంటూరు :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న జన్మభూమి – మా ఊరు సభలను అధికార పార్టీ నేతలు టీడీపీ సమావేశాలుగా మార్చేస్తున్నారు. జన్మభూమి సభల వేదికలపై ఎమ్మెల్యేలను సైతం కూర్చోనివ్వకుండా ఎటువంటి పదవులు లేని అధికార పార్టీ నేతలు తిష్టవేసి సభను నిర్వహించేస్తున్నారు. చివరకు అధికారులను సైతం కిందకు నెట్టి వేదికపై అధికార పార్టీ నేతలు హల్‌చల్ చేస్తున్నారు.

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జన్మభూమి సభల ఫ్లెక్సీల్లోనూ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల ఫొటోలు లేకుండానే ఏర్పాటు చేసేస్తున్నారు. గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌లకు కనీస ఆహ్వానాలు లేకుండా ఇష్టానుసారం సభలు జరుపుతున్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తున్నట్లుగా గొప్పలు చెప్పే అధికార పార్టీ నేతలు మహిళా ప్రజా ప్రతినిధులను పక్కకు నెట్టి వారి స్థానంలో భర్తలే అన్నీ తామై జన్మభూమి సభలు నిర్వహించేస్తున్నారు. అడుగడుగునా సమస్యలపై జన్మభూమి సభల్లో అధికారులు, అధికార పార్టీ నేతలను ప్రజలు నిలదీస్తూ, నిరసనలు తెలిపారు. కొన్ని చోట్ల పోలీసుల్ని అడ్డు పెట్టుకుని అధికార పార్టీ నేతలు దౌర్జన్యాలకు సైతం దిగుతున్నారు. ఇదీ మొత్తంగా జిల్లాలో జరుగుతున్న జన్మభూమి – మా ఊరు సభల తీరు. వివరాల్లోకి వెళితే...

- గుంటూరు ఈస్ట్ పరిధిలో నిర్వహించిన సభల్లో అధికారులు ప్రొటోకాల్‌కు తిలోదకాలు ఇచ్చేశారు. ఎమ్మెల్యే ముస్తఫా సభా వేదికపై లేకుండానే ఆయనపై ఓటమి చెందిన టీడీపీ ఇన్‌చార్జి మద్దాళి గిరి, టీడీపీ నేతలు షౌకత్ వంటివారు వేదికపై కూర్చొని హల్‌చల్ చేశారు. అయితే ఎమ్మెల్యే ముస్తఫా ప్రజల్లో కూర్చొని వారి పక్షాన సమస్యల గురించి అధికారులు, నేతలను నిలదీయడంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.
- తాడేపల్లి మండలం చిర్రావూరులో టీడీపీ నేతలంతా వేదికపై కూర్చోవడంతో చోటు లేక అధికారులంతా కింద కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాడేపల్లి 1వ వార్డులో జరిగిన జన్మభూమి సభల్లో స్పీడ్ యాక్సెస్‌పై అధికారులను జనం నిలదీశారు. పెదవడ్లపూడిలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదని అధికారులను నిలదీశారు.
- ఈపూరు మండలం కొండ్రమట్ల గ్రామ సర్పంచ్ వైఎస్సార్ సీపీకి చెందిన వారు కావడంతో అక్కడ జరిగిన జన్మభూమి సభకు ఆయనకు ఆహ్వానం పంపలేదు. దీంతో ఆయన సభకు హాజరు కాలేదు.
- వినుకొండ మండలం తిమ్మాయపాలెం పట్టణం రెండో వార్డులో జరిగిన సభలో సైతం పింఛన్లు, స్థానిక సమస్యలపై అధికారులను మహిళలు, వృద్ధులు నిలదీశారు.
- పెదకాకాని మండలం అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిర్వహించి నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదంటూ కూలీలు నిరసన వ్యక్తం చేశారు.
- చిలకలూరిపేట పట్టణం 5వ వార్డులో పింఛన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ మహిళలు, వృద్ధులు అధికారులను నిలదీశారు.
- కొల్లూరు మండలం చిలుమూరులో శ్మశాన స్థలం కోసం జన్మభూమి సభకు హాజరైన అధికారుల వద్ద తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.
- గురజాల మండలం పులిపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఎంపీపీ పులుకూరి మంజుల స్థానంలో ఆమె భర్త కాంతారావు, జెడ్పీటీసీ గనిపల్లి ఎలిజిబెత్ రాణి స్థానంలో ఆమె భర్త శ్యామ్ వేదికపై కూర్చొని సభను నిర్వహించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

ఇలా చెప్పుకుంటూపోతే జిల్లాలో జరుగుతున్న జన్మభూమి సభల్లో అధికార పార్టీ నేతలు చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదు.

నర్సరావుపేటలో ప్రొటోకాల్ ఉల్లంఘన..



జన్మభూమి సభలో మాట్లాడుతున్న స్పీకర్ కోడెల. వెనుక బ్యానర్‌పై ఎమ్మెల్యే గోపిరెడ్డి ఫొటో లేని దృశ్యం

నరసరావుపేట :

స్థానిక ప్రజలు ఎన్నుకున్న వ్యక్తులను మరిచి అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనికి అధికారులు తందాన తాన అంటూ వారికి వంత పాడుతున్నారు. సత్తెనపల్లి రోడ్డులోని క్రీడల స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రాయపాటి సాంబశివరావు చిత్రపటాలను ఎక్కడా కన్పించకుండా చేశారు. స్టేజ్‌పై ఏర్పాటు చేసిన బ్యానర్‌లో కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా ఫొటోలను మాత్రమే ముద్రించారు. సత్తెనపల్లిలో గెలిచిన స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, కృష్ణా జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ షరీఫ్ కార్యక్రమంలో పాల్గొని కనీసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల ఫొటోలు లేని విషయాలను ప్రస్తావించకపోవటం గమనార్హం. అయితే, దీనిపై మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లను స్థానికులు నిలదీయడంతో పొరపాటు జరిగిందని, బుధవారం నుంచి జరిగే కార్యక్రమాల్లో వాళ్ల ఫొటోలతో కూడిన బ్యానర్లు ఏర్పాటుచేస్తామన్నారు.

బొల్లాపల్లిలో ఎస్సీ మహిళా ప్రజా ప్రతినిధికి అవమానం


జెడ్పీటీసీతో వాగ్వాదం చేస్తున్న టీడీపీ నాయకుడు

బొల్లాపల్లి (వినుకొండ) : మండలంలోని పమిడిపాడు జన్మభూమి గ్రామ సభ గందరగోళంగా మారింది. పింఛన్ల సమస్యలను అడుగుతున్న గ్రామస్తులకు అండగా జెడ్పీటీసీ కిన్నెర సంతోషమ్మ అధికారులను ప్రశ్నించారు. దీంతో ఆమె చేతిలోని మైకును అధికార పార్టీ నాయకులు లాగేశారు. ఇదేమని ప్రశ్నిస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై పోలీసులు తమ ప్రతాపం చూపించారు. గ్రామ సభ నుంచి బయటకు నెట్టేశారు. కనీసం ఎస్సీ మహిళా ప్రజా ప్రతినిధికి కూడా గ్రామ సభలో సరైన గౌరవం లేదని అధికార యంత్రాంగం తీరుపై జెడ్పీటీసీ సంతోషమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతుండగానే సభలో గందరగోళం చెలరేగడంతో సభను అర్ధాంతరంగా ముగిసినట్లు ప్రత్యేకాధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎంవీ రమేష్‌బాబు ప్రకటించేశారు.

'జన్మభూమి' ప్రత్యేక అధికారులు వీరే

సాక్షి, అమరావతి బ్యూరో :

ప్రభుత్వం ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న జన్మభూమి – మా ఊరు కార్యక్రమానికి నియోజకవర్గాలకు ప్రత్యేకంగా ఇద్దరు అధికారులను నియమించింది. ఇందులో జన్మభూమి పర్యవేక్షణ కోసం నియోజకవర్గానికి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించింది.

ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు :

ప్రత్తిపాడు – అమిత్‌గార్గ్, ఐపీఎస్, ఐజీపీ సీఐడీ. గుంటూరు వెస్ట్ – ద్వివేది, ఐఏఎస్, సర్వీసెస్. గుంటూరు ఈస్ట్ – ఎన్.సంజయ్, ఐజీ పోలీసు ట్రైనింగ్. చిలకలూరిపేట – హేమా వెంకటప్ప, ఐఏఎస్, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీ.

నరసరావుపేట – జి.ఎస్.ఆర్.కె.ఆర్.విజయకుమార్, ఐఏఎస్, వీసీ అండ్ ఎండీ, ఎస్సీ కార్పొరేషన్. సత్తెనపల్లి – డాక్టర్ రాజేంద్రప్రసాద్, కాజూరా, ఐఎఫ్ఎస్, అడ్మిన్ పీసీసీఎఫ్. వినుకొండ – బి.ఎన్.ఎన్.మూర్తి, ఐఎఫ్ఎస్,డెప్యూటీ సీఎఫ్, ఏపీఎఫ్‌డీసీ, గుంటూరు. గురజాల – ఎల్.శామ్యూల్ ఆనందకుమార్, ఐఏఎస్, స్పెషల్ కమిషనర్, మార్కెటింగ్. మాచర్ల – డి. రామకృష్ణ, సీఈ ఇంటర్ స్టేట్ వాటర్ ప్రాజెక్టు. పెదకూరపాడు – గంధం చంద్రుడు, ఐఏఎస్, డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్. తాడికొండ – డాక్టర్ పి.లక్ష్మీనరసింహ, ఐఏఎస్, స్పెషల్‌కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్. మంగళగిరి – మురళీ, ఐఏఎస్, స్పెషల్ కమిషనర్, రిజిస్ట్రేషన్స్ కో ఆపరేటివ్ సొసైటీస్. పొన్నూరు – కె.వి.వి.సత్యనారాయణ, ఐఆర్ఏఎస్, స్పెషల్ సెక్రటరీ, ఫైనాన్స్. వేమూరు – రత్నాకర్ జోహారి, ఐఎఫ్ఎస్, సీసీఎఫ్. రేపల్లె – కె.టి.ఉజేలా, ఐఎఫ్ఎస్, ఐజీ హోంగార్డ్స్. తెనాలి – కె.ప్రవీణ్‌కుమార్, ఐఏఎస్, కమిషనర్, మైనార్టీ వెల్ఫేర్. బాపట్ల – ఆర్.జయలక్ష్మి, స్పెషల్ ఇంటిలిజన్స్

ప్రత్యేక సమన్వయ అధికారులు :

జిల్లాలో ప్రత్యేకంగా కలెక్టర్ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించారు. బాపట్ల – ఎస్.వెంకటసుబ్బయ్య, ఎస్‌డీసీ, పులిచింతల ప్రాజెక్టు, గుంటూరు. చిలకలూరిపేట – జి.రవీందర్, ఆర్డీవో నరసరావుపేట. గురజాల – ఇ.మురళీ, ఆర్డీవో, గురజాల. మాచర్ల – పి.శ్రీనివాసులు, పీడీ డ్వామా. మంగళగిరి– వి.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ. నరసరావుపేట – ఎర్ర చంద్రబాబు, ఏపీడీ ఏపీఎంఐపీ. పెదకూరపాడు – హబీబ్‌బాషా, పీడీ డీఆర్‌డీఏ. పొన్నూరు – సలీం ఖాన్, పీడీ మెప్మా. ప్రత్తిపాడు – జి.సత్యకుమార్, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్, పులిచింతల. రేపల్లె – ఎస్.ధనుంజయ్, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్. సత్తెనపల్లి – కె.మోహన్‌రావు, డీఎఫ్ఓ, టెరిటోరియల్, గుంటూరు. తాడికొండ – యు. మల్లేశ్వరకుమార్, డెప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, గుంటూరు. తెనాలి – కె.ప్రసన్న, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్. వేమూరు – పి.మల్లికార్జునరావు, జెడీ సోషల్ వెల్ఫేర్, గుంటూరు. వినుకొండ – ఎన్.విజయ్‌చందర్, స్పెషల్ కలెక్టర్, పులిచింతల. గుంటూరు ఈస్ట్ – వెంకటేశ్వర్లు, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్. గుంటూరు వెస్ట్ – ఎ.కృష్ణచైతన్య, ఏసీ, లీగల్‌మెట్రాలజీ.

జన్మభూమి కోసం ప్రత్యేక ఏర్పాట్లు..

జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీతోపాటు, మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించి సభలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వినతులు స్వీకరించి వాటి పరిష్కార మార్గాలను యోచిస్తున్నట్లు పేర్కొన్నారు.

Portal Updates:
www.sakshieducation.com
- AP TET & DSC 2018 Guidance, Material, Bit banks and Online Tests
- December First Week Current Affairs Video Lectures Updated
- Download DNS Bank Assistant Manager Online Exam Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
గుంటూరు | బుధవారం | జనవరి | 3 | 2018

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to vidya@sakshi.com

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6} + \frac{1}{4}\right)$


$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x} + \frac{1}{y} = \frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.



2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?
3. ΔABCలో DE||BC, AD= $4x$–3, AE=$8x$–7, BD= $3x$–1, CE= $5x$–3 అయితే x విలువ కనుగొనండి.
4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.




5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)

'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'



లంబకోణ త్రిభుజం ΔABCలో


$\angle B = 90^0$ అయితే..

$(AC)^2 = (AB)^2+(BC)^2$

మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$


ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$


$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
 i) pc= ab,
 ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.
7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?
9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao

Senior Faculty, Hyderabad



డీఎస్సీ
ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

ఉత్కంఠభరితంగా

బండ లాగుడు పోటీలు

సత్తా చాటిన గుంటూరు జిల్లా ఎడ్ల జతలు



ప్రత్తిపాడు : నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. సోమవారం రాత్రి స్థానిక నూతలపాటి పెదమస్తానమ్మ, గింజుపల్లి తిరపతమ్మ క్రీడా ప్రాంగణంలో గింజుపల్లి పెదబాపయ్యచౌదరి మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండలాగుడు ప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. మంగళవారం రెండు పళ్ల విభాగంలో గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చిన 14 జతలు, నాలుగు పళ్ల విభాగంలో పన్నెండు జతలు పోటీల్లో పాల్గొన్నాయి. విజేతల వివరాలను నిర్వాహకుడు నూతలపాటి పరమేశ్వరరావు ప్రకటించారు.

రెండు పళ్ల విభాగంలో..

ఈ విభాగంలో గుంటూరు గిత్తలు సత్తా చాటాయి. గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామానికి చెందిన అరిగల కార్తీక్‌నాయుడు గిత్తలు 4,323.4 అడుగులు లాగి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అలాగే, గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన శిరిగిరి రామకోటయ్య గిత్తలు 4,240.3 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన కానాల వెంకటరెడ్డి గిత్తలు 4,037 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని పొందాయి. గుంటూరు టౌన్ అగ్రహారానికి చెందిన చందోలు చినకోటేశ్వరరావు గిత్తలు 3,927 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా కొల్లిపరకు చెందిన అల్లం వేమారెడ్డి (ఒక గిత్త), గుదిబండ మణికంఠారెడ్డి (ఒక గిత్త) జత 3,750 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

నాలుగు పళ్ల విభాగంలో..

ఈ విభాగంలో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం బైపిరెడ్డి గిత్తలు 5,500 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన వట్టికుంట భార్గవ్‌చౌదరి గిత్తలు 5,276.9 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, గుంటూరు జిల్లా నకరికల్లు మండలం చల్లగుంట్ల గ్రామానికి చెందిన మేకా అంజిరెడ్డి గిత్తలు 5,000 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని సాధించాయి. అలాగే, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం బైపిరెడ్డి గిత్తలు 4,750 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా శావల్యాపురం మండలం గుంటిపాలెంకు చెందిన మండాది కోటేశ్వరరావు గిత్తలు 4,679 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని దక్కించుకున్నాయి. వీరికి నగదు బహుమతులను అందించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సూరపనేని రాధాకృష్ణ వ్యవహరించారు.

విజయవాడ కనకదుర్గ ఆలయ భద్రతపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఏకంగా అమ్మవారి గర్భ గుడిలోకే ఇతరులు సునాయాసంగా ప్రవేశిస్తున్నారు. దీంతో ఆలయంలో భద్రతా చర్యలపై సర్వత్రా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు, సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని భక్తులు ఆందోళన చెందుతున్నారు. తాంత్రిక పూజలు సైతం నిర్వహిస్తున్నారనే ప్రచారంతో ఆలయ భద్రత విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

‘దుర్గమ్మ’ భద్రమేనా!?



- అమ్మవారి ఆలయంలోకి బయటి వ్యక్తి ప్రవేశం
- ప్రధాన అర్చకుడు తీసుకువచ్చాడంటున్న ఈవో
- సెక్యూరిటీ, దేవస్థానం అధికారులు ఏం చేస్తున్నారనే అనుమానాలు
- విచారణతోనే కేసు ముగుస్తుందా అనే సందేహాలు

సాక్షి, విజయవాడ : దుర్గమ్మ గర్భ గుడిలో దేవస్థానానికి సంబంధం లేని ఓ అర్చకుడు రాత్రి వేళ సంచరించడం, ఆ సమయంలో తాంత్రిక పూజలు జరిగాయనే సమాచారం ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. అమ్మవారి అంతరాలయం వద్ద స్పెషల్ ప్రొటెన్షన్ ఫోర్స్ ఉంటుంది. అలాగే ఆలయ అర్చకులతో పాటు టెంపుల్ ఇన్‌స్పెక్టర్, సూపరింటెండెంట్ ఉంటారు. వీరి కళ్లుగప్పి ఒక వ్యక్తి అంతరాలయం వరకు వెళ్లాడంటే దుర్గ గుడికి ఎంత మేరకు భద్రత ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

తాంత్రిక పూజల కోసమేనా..?

గత నెల 26వ తేదీ రాత్రి 11 గంటల ప్రాంతంలో ప్రైవేటు అర్చకుడు గర్భ గుడి వద్ద ఉన్నట్లు సీసీ టీవీ పుటేజ్‌ల్లో బయటపడింది. రాష్ట్ర ప్రభుత్వం మేలు కోసం ప్రధాన ఆలయం మూసివేసే సమయం దాటిన తరువాత అమ్మవార్ని శ్రీ మహిషాసురమర్దనీదేవిగా అలంకరించి తాంత్రిక పూజలు చేయించారని, ఆ పూజల కోసమే ప్రైవేటు అర్చకుడు వచ్చాడని ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రైవేటు అర్చకుడు గర్భ గుడి వరకు వెళ్లే అవకాశం లేదు.

శుద్ధి చేసేందుకే వచ్చాడా...

ప్రధాన అర్చకుడు బదరీనాథ్‌బాబు ఆలయాన్ని శుద్ధి చేసేందుకు రాత్రి 11.30 గంటల వరకు ఉంచారని, ఆయనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో తోడుగా ప్రైవేటు అర్చకుడు దేవాలయాన్ని శుద్ధి చేసేందుకు వచ్చాడని ఈవో సూర్యకుమారి చెబుతున్నారు. అయితే దేవాలయం మూసివేసే సమయం దాటిన తరువాత శుద్ధి చేయాల్సిన అవసరం ఏమిటి? బదరీనాథ్‌బాబుకు సహాయకుడుగా దేవాలయంలో పనిచేసే పరిచారిక అర్చకుల్ని వినియోగించుకోవచ్చు కదా? అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అయితే ప్రైవేటు వ్యక్తుల్ని దేవాలయంలోకి తీసుకువచ్చేడప్పుడు అక్కడ ఉన్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది గుర్తించి ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకువెళ్లలేదనే ప్రశ్న కూడా ఉదయిస్తోంది. తాంత్రిక పూజలు చేయడానికే వచ్చినందునే ఆలయంలోకి అనుమతించారని, దేవస్థానంలో పరిచారికలకు తాంత్రిక పూజలు చేయడం రానందునే బయట అర్చకుడ్ని తీసుకువచ్చారంటున్నారు.

దేవాలయానికి భద్రతెంత!?

దుర్గ గుడిలో అర్ధరాత్రి ప్రైవేటు అర్చకుడు వచ్చాడంటే దేవాలయానికి ఎంతమేరకు భద్రత ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రెండు దశాబ్దాల క్రితం అమ్మవారి బంగారు ఆభరణాలు చోరీ జరిగిన తరువాత ఆలయానికి సెక్యూరిటీ పెంచామని అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటికీ డొల్లతనం బయటపడుతోంది. దర్శనం లేని సమయాల్లో ప్రధాన అర్చకుడు వెంట ఎవరు వచ్చినా వార్ని అనుమతిస్తారా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

కేవలం బదరీనాథ్‌బాబునే బలి చేస్తున్నారా?

దేవాలయంలో తాంత్రిక పూజలపై వచ్చిన విమర్శల నేపథ్యంలో బదరీనాథ్‌బాబుపై చర్యలు తీసుకుని మిగిలిన అధికారుల్ని రక్షిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న టెంపుల్ ఇన్‌స్పెక్టర్, సూపరింటెండెంట్, ఎస్‌పీఎఫ్, ఇతర సిబ్బందిని రక్షించి కేవలం బదరీనాథ్‌బాబును ప్రధాన ఆలయం నుంచి కొండ దిగువన ఉన్న కామధేను అమ్మవారి ఆలయానికి మార్చడంపై విమర్శలు వెల్లువెతుతున్నాయి. ఈ ఘటనపై విచారణ చేయిస్తున్నామంటూ కొంత కాలం తర్వాత మరుగునపరిచి మిగిలిన ఉద్యోగుల్ని రక్షించవచ్చని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. కాగా, అంతరాలయంలోకి ప్రవేశించిన వ్యక్తిని మంగళవారం పోలీసులు విచారించారు. అతను కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం, విశ్వనాథపల్లికి చెందిన ఘంటశాల పార్థసారథిగా గుర్తించారు. బద్రీనాథ్‌బాబుకు సమీప బంధువు అని సమాచారం.

మహేంద్రదేవ్‌కు డీజీపీ, ఎమ్మెల్యే అభినందనలు





మహేంద్రదేవ్‌తో డీజీపీ కరచాలనం, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే ఆర్కే

దుగ్గిరాల (మంగళగిరి) : ఇటీవల భారత ఆర్థిక శాస్త్రవేత్తల సంఘం అధ్యక్షునిగా ఎంపికై న ఆర్థిక రంగ నిపుణుడు, ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ ఉప కులపతి డాక్టర్ సూర్యదేవర మహేంద్రదేవ్‌ను సోమవారం మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కలిసి అభినందనలు తెలిపారు. తుమ్మపూడి గ్రామంలోని ఆయన స్వగృహంలో మహేంద్రదేవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు. వ్యవసాయం గిట్టుబాటుకాక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆర్కే ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. కాగా, మహేంద్రదేవ్ మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయక సంఘం (సీఏసీపీ) చైర్మన్‌గా తాను పని చేయడం జీవితంలో సంతృప్తినిచ్చిందన్నారు. అనంతరం గ్రామస్తులు ఆయనను దుశ్శాలువ, పూల మాలలతో సత్కరించారు. ఆయన సాధించిన విజయాలను కొనియాడారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ సభ్యులు యేళ్ళ జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యడ్ల సాయికృష్ణ, పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాలసోవిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, కొరిటాల సురేష్, కొప్పుల శ్రీనివాసరావు, వాసిరెడ్డి కుశలప్రసాద్, సూర్యదేవర సత్యానారాయణప్రసాద్, కొత్తపల్లి సాంబశివరావు, గుంటుపల్లి రమేష్, మక్కె శివలింగ ప్రసాద్, వల్లభనేని సాంబశివరావు, వడ్డేశ్వరపు రజనీకాంత్, బనరావూరి రాంబాబు ఉన్నారు.

మహేంద్రదేవ్‌ను కలిసిన డీజీపీ..

రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన మన్నమాలకొండయ్య తుమ్మపూడిలో డాక్టర్ మహేంద్రదేవ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల మృతి చెందన మహేంద్రదేవ్ మాతృమూర్తి సులోచన దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, డీజీపీ ఎలాంటి సెక్యూరిటీ లేకుండా వచ్చారు. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

విజయవాడ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ అర్జున్‌రావు



గుంటూరు మెడికల్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ కుంభా అర్జున్‌రావును నియమిస్తూ మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గుంటూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లాశిక్షణ సంఘం ప్రాజెక్టు ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. రెండేళ్ళపాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా విజయవాడ కార్పొరేషన్‌లో విధులు నిర్వహించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.


నేటి నుంచి ఏయూలో క్రికెట్ సంబరం

పాల్గొననున్న 98 సౌత్ జోన్ వర్సిటీ జట్లు


విశాఖ స్పోర్ట్స్ : పాతికేళ్ల విరామం అనంతరం ఆంధ్ర విశ్వ కళా పరిషత్ దక్షిణ మండలంలోని అంతర్ వర్సిటీల మెన్ క్రికెట్ పోటీలకు ఆతిథ్యమిస్తోంది. బుధవారం నుంచి 12వ తేదీ వరకు ఈ పోటీలు జరగనుండగా.. సౌత్ జోన్‌లోని 98 జట్లు నాలుగు పూల్స్‌లో తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఫైనల్స్‌కు చేరిన రెండు జట్లకు ఆల్ ఇండియా అంతర్ వర్సిటీ మెన్ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హత కల్పించనున్నారు. సౌత్‌జోన్ విజేతగా నిలిచిన జట్టు బీసీసీఐ నిర్వహించే ఆల్ ఇండియా విజ్జీ ట్రోఫీలో ఆడేందుకు అర్హత సాధిస్తుంది. ఏయూలో పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయనతో రిజిస్ట్రార్ ఆచార్యవి.ఉమామహేశ్వరరావు, రఘు ఇంజినీరింగ్ కళాశాల అధినేత కె.రఘు, ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి విజయ్‌మోహన్ ఉన్నారు. కాగా, 9న ప్రీ క్వార్టర్స్, 10న క్వార్టర్స్, 11న సెమీస్, 12న ఫైనల్స్ జరగనున్నాయి. ప్రీక్వార్టర్స్ వరకు ఇన్నింగ్స్‌కు 25 ఓవర్లు కాగా, క్వార్టర్స్ నుంచి ఇన్నింగ్స్‌కు 50 ఓవర్లగా మ్యాచ్‌లు సాగనున్నాయి. మ్యాచ్‌లను మ్యాట్, టర్ఫ్ వికెట్‌పై నిర్వహిస్తామని ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి విజయ్‌మోహన్ తెలిపారు.

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





నిఘా నీడలో గొట్టిపాడు

సాక్షి, గుంటూరు: పెదగొట్టిపాడుపై పోలీసు నిఘా కొనసాగుతుంది. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితుల రీత్యా పోలీస్‌శాఖ భారీగా పోలీసు బలగాలను మోహరింపజేశాయి. సున్నితమైన అంశం కావడంతో పోలీసులు సైతం ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు. రెండు వర్గాల మధ్య ఘర్షణ కావడంతో కలెక్టర్ కోన శశిధర్, అర్బన్ ఎస్పీ విజయరావు సోమవారం రాత్రి గ్రామానికి చేరుకుని పరిస్థితిని కొంత అదుపులోకి తీసుకొచ్చారు. శాంతి కమిటీలు ఏర్పాటు చేసి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూశారు. గ్రామంలో మంగళవారం రెండు చిన్న వివాదాలు చోటు చేసుకోవడంతో దీంతో మళ్లీ వాతావరణం వేడెక్కింది. అర్బన్ ఎస్పీ విజయారావు పోలీసు బలగాలను అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

బయట వ్యక్తులు వెళ్లకుండా గస్తీ..

గ్రామంలోకి బయటి వ్యక్తులతో పాటు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నేతలను వెళ్లనీయకుండా చూడాలని పోలీస్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వక ఆదేశాలు అందడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, ఎనిమిది మంది ఎస్‌ఐలు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 22 మంది కానిస్టేబళ్లు, 70 మంది ఏఆర్, ఏపీఎస్పీ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. అర్బన్ ఎస్పీ డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితిని సమీక్షించారు. మధ్యాహ్నం కాలినడకన పర్యటించారు. గ్రామంలో సోమవారం నుంచి 144 సెక్షన్ అమలులో ఉంది.


గ్రామంలో పర్యటిస్తున్న అర్బన్ ఎస్పీ, పోలీసులు

53 మందిపై కేసులు

గొట్టిపాడులో మంగళవారం జరిగిన ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన 53 మందిపై కేసులు నమోదు చేసినట్లు ప్రత్తిపాడు ఎస్.ఐ భార్గవ్ తెలిపారు. ఒక వర్గం ఇచ్చిన ఫిర్యాదుల మేరకు 341, 324, 143, 506, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద 18 మందిపై కేసులు నమోదు చేశారు. మరో వర్గం ఇచ్చిన ఫిర్యాదు మేరకు 324, 354, 143, 506 సెక్షన్ల కింద 35 మందిపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

క్షతగాత్రులకు పరామర్శ

గుంటూరు ఈస్ట్: జీజీహెచ్ అత్యవసర విభాగంలో పెదగొట్టిపాడు ఘటనలో గాయపడిన ఒక వర్గానికి చెందిన క్షతగాత్రులు జొన్నలగడ్డ జాన్, ప్రకాశంను మంగళవారం ఏపీ మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ పీకా మాణిక్యరావు తదితరులు పరామర్శించారు.

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- మంత్రి ప్రత్తిపాటిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలి
- దళిత, ప్రజా సంఘాల డిమాండ్


అర్బన్ ఎస్పీ కార్యాలయానికి ర్యాలీగా వచ్చిన దళిత, ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు: పెద్దగొట్టిపాడు గ్రామంలో దళితులపై దాడులకు తెగబడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గుంటూరు లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయారావును ఆయన కార్యాలయంలో కలిసి మాట్లాడారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు ఎక్కడా జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైన వారిని వెంటనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం అర్బన్ ఎస్పీ మాట్లాడుతూ.. ఇప్పటికే 17 మందిపై అట్రాసిటీ కేసులు నమోదు చేశామని వారిని 24 గంటల్లో అరెస్టు చేస్తామన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో మంత్రి పుల్లారావు అండతోనే కొందరు రెచ్చిపోయి దళితులపై దాడులకు తెగపడుతున్నారన్నారు. ప్రత్తిపాటిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట విముక్త చిరుతల కక్షి ఆర్గనైజింగ్ సెక్రటరీ విద్యాసాగర్, అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరాస్వామి, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్, మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, షేక్ ఖాజావలి, కుర్రం శ్రీనివాసరావు, అయ్యస్వామి, వాసు, పాండు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ధర్నా

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు): పెదగొట్టిపాడులో ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న వివాదపు కాక ఇంకా తగ్గలేదు. మంగళవారం ఉదయం ఓ వర్గానికి చెందిన మహిళలు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వచ్చి తమకు న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు. అధికారులు ఒక వర్గానికే మద్దతు ఇస్తూ, తమకు అన్యాయం చేస్తున్నారని ఓ వర్గం మహిళలు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళలతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దీంతో పాటు పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల వాగ్వాదం జరిగి అది కాస్తా పెద్దల వరకూ వెళ్లింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని పాఠశాల నుంచి పంపించి వేశారంటూ వదంతులు వ్యాపించడంతో పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. పోలీసులతో పాటు తహసీల్దార్ బీజీఎస్ ప్రసాదరావు హైస్కూల్‌కు వెళ్లి విచారించారు. హెచ్‌ఎంతో పాటు విద్యార్థులతో మాట్లాడారు. ఓ విద్యార్థి కిందపడిన పెన్సిల్ ఇవ్వమని ముందున్న స్నేహితుడిని అడిగాడని, అతను ఇవ్వకపోవడంతో ఏమైనా చేస్తారేమోనన్న భయంతో ఓ విద్యార్థి బ్యాగ్ తీసుకుని ఇంటికి వెళ్లిపోయాడని హెచ్.ఎం తహసీల్దార్‌కు వివరించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవస్థానం, మాలపల్లె ఎంట్రన్స్‌లో, వేదిక వద్ద మూడు పికెట్ ఏర్పాటు చేశారు.


ఎన్టీఆర్ విగ్రహం ఎదుట బైఠాయించిన మహిళలు

కబ్జా కోరల్లో ఎన్నెస్పీ భూమి

- నకరికల్లు ప్రభుత్వ భూముల్లో అక్రమార్కుల పాగా
- కుంచించుకుపోతున్న ప్రభుత్వ భూములు
- సుమారు రూ.కోటి విలువైన భూమికి ఎసరు

నకరికల్లు: ఎన్నెస్పీ ప్రాజెక్టు నిర్మించే సమయంలో అప్పటి ప్రభుత్వం నకరికల్లు మండల కేంద్రంలో సుమారు 28 ఎకరాల భూములను ఆ శాఖకు కేటాయించింది. కాలక్రమేణా ప్రభుత్వ అవసరాల రీత్యా తర్వాతి ప్రభుత్వాలు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలు, ప్రభుత్వ వైద్యశాల, కస్తూర్బా పాఠశాలకు కొంతభూమి కేటాంచాయి. మరికొంత భూమిని పేదప్రజల నివేశన స్థలాలు ఇచ్చి ఇందిరమ్మకాలనీ ఏర్పాటు చేశాయి. కొందరికి పట్టాలు కూడా మంజూరు చేశాయి. మిగిలిన భూమిపై అక్రమార్కుల కన్నుపడింది.

ముగ్గురి కనుసన్నల్లోనే..

సదరు భూమిపై కన్నుపడిన మాజీ సర్పంచ్‌తో పాటు ఇద్దరు అక్రమార్కులు భూమిని చేజిక్కుంచుకునేందుకు పన్నాగం పన్నుతున్నారు. గతంలో ఎన్నెస్పీ భూముల పక్కన ఉన్న పేదల భూములు చేజిక్కించుకునేందుకు పాల్పడ్డారనే విమర్శలు ఉన్నాయి. వీరిలో గతంలో పాల్పడిన అక్రమాలకు కొందరు రెవెన్యూ అధికారులు కూడా సస్పెండ్ కావడం గమనార్హం. సదరు అధికారులే తిరిగి వారికి సహకరిస్తున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. రెవెన్యూ శాఖ అధికారులు సహకరిస్తుండటంతో సుమారు రూ.1 కోటి విలువైన సుమారు ఎకరా భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. భూముల అన్యాక్రాంతంపై ఇప్పటికే పలువురు గుంటూరులో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇప్పటికే చెట్లు తొలగించిన వైనం..

గతంలో ఎన్నెస్పీ అధికారులు బ్యాచిలర్ ఉద్యోగస్తుల నివాసం కోసం క్వార్టర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థలో ఉంది. దానికి ఎదురుగా ఉన్న ఎకరా భూమిలో ఆక్రమణదారులు అక్కడ చెట్లు తొలగించి చదును చేయడం గమనార్హం. అక్రమంగా కట్టడాలు కూడా నిర్మించేందుకు ముడిసరుకు సిద్ధం చేయడం గమనించదగిన విషయం. ప్రభుత్వ భూములకే రక్షణ లేదని, ఇక పేదల భూములకు రక్షణ ఏముంటుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

శిథిల భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు..

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించే సమయంలో ఎన్నెస్పీ అధికారుల కార్యాలయాలు, విశ్రాంతి నిలయాలు, క్వార్టర్లు నిర్మించగా ఇప్పుడు అవి శిథిల దశలో ఉన్నాయి. సదరు భవనాల్లో ఉద్యోగుల కుటుంబాలు కూడా తక్కువగానే ఉంటున్నాయి. కాగా ఖాళీగా ఉండే భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భవనాల సమీపంలో బాలికల పాఠశాల, వైద్యశాల, గృహాలు ఉండడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం...

ఎన్నెస్పీ భూముల్లో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలపై నివేదిక రూపొందించిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం. వారి ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటాం.

– జగన్మోహన్, ఎన్నెస్పీ జేఈ

హత్య.. ఆపై ఆత్మహత్య!

అక్రమ సంబంధం నేపథ్యంలో దారుణం




సంఘటనా స్థలం వద్ద మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలు (ఇన్‌సెట్లో) మన్నెం ఏడుకొండలు (ఫైల్)

పిట్టలవానిపాలెం: ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.. దీనికి కారకుడుగా భావిస్తున్న మరొక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. హత్య సంఘటన పిట్టలవానిపాలెం మండలం పోతనకట్టవారిపాలెం గ్రామ పంచాయతీలో చోటుచేసుకోగా, ఆత్మహత్య సంఘటన రేపల్లె పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన మన్నెం ఏడుకొండలు (45), ఉప్పాల నాంచారయ్యలు డిసెంబర్ 31న మధ్యాహ్నం ఖాజీపాలెం మద్యం దుకాణం వద్ద కలిసి మద్యం తాగినట్లు సమాచారం. 31వ తేదీ నుంచి వీరిద్దరూ కన్పించడం లేదని వారి కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. మంగళవారం మన్నెం ఏడుకొండలు మృతదేహం పోతనకట్టవారిపాలెం సమీపంలోని పంటపొలాల్లో మృతదేహాన్ని గుర్తించినట్లు స్థానికులు చందోలు పోలీసులకు సమాచారం అందించారు. బాపట్ల డీఎస్పీ డి.గంగాధరం, బాపట్ల గ్రామీణ సీఐ కోటేశ్వరరావు, చందోలు ఎస్ఐ డి చెన్నకేశవులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మద్యం తాగి ఆ సీసా పగలగొట్టి దాంతో గొంతుకోసి హత్యచేసి ఉంటారని భావిస్తున్నారు. మృతునికి భార్య దేవి, కుమార్తె లక్ష్మి, కుమారుడు గోపి ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి..


మృతుడు నాంచారయ్య

రేపల్లె: హత్యకేసులో నిందితుడుగా భావిస్తున్న ఉప్పల నాంచారయ్య (38) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. సీఐ పి.వీరాంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. దమ్మనవారిపాలెంకు చెందిన ఉప్పల నాంచారయ్య(38) తన భార్యతో అదే గ్రామానికి చెందిన మన్నె ఏడుకొండలు అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడన్న అనుమానంతో డిసెంబర్ 31న హత్య చేశాడు. అప్పటి నుంచి బంధువుల దగ్గర తాను చనిపోతున్నానని చెప్పి తిరుగుతున్నాడు.

ఈ క్రమంలో మంగళవారం రాత్రి రత్నాబార్ సమీపంలో పురుగుల మందు తాగి పడి ఉండటాన్ని స్థానికులు గమనించి 108కి సమాచారం అందించారు. ప్రభుత్వ వైద్యశాలలో నాంచారయ్య చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

వ్యవసాయానికి బెస్ట్... వర్మీకంపోస్ట్



వర్మీకంపోస్ట్ తయారుచేస్తున్న రైతులు

- రసాయన ఎరువుల కంటే మెరుగైన ఫలితాలు
- పెరుగుతున్న పంట దిగుబడి
- కరువైన ప్రచారం
- దృష్టి సారించని అధికారులు
- మూతపడుతున్న తయారీ కేంద్రాలు

తాడేపల్లి రూరల్ : సంప్రదాయ పద్ధతిలో ఆవు పేడ, పంచితం, గడ్డి, తడి చెత్తతో తయారుచేసే వర్మీ కంపోస్ట్ వినియోగించడం ద్వారా రైతులు పంట సాగులో ఆశించిన మేర ఫలితాలను పొందుతున్నారు. రసాయన ఎరువులకు స్వస్తి పలుకుతూ వర్మీ కంపోస్ట్ వినియోగానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే వీటికి ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది.

నియోజకవర్గంలో 10 యూనిట్లు

నియోజకవర్గంలోని 3 మండలాల్లో దాదాపు 10 వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఇప్పటికే 5 కేంద్రాలు నడుపుతున్న యజమానులు ఆదరణ కరువై వాటిని మూసేశారు. కొందరు రైతులు సొంతంగా ఏర్పాటు చేసుకున్నారు. కానీ పేడ సేకరణ, వ్యర్థాల సేకరణ కష్టంగా మారింది. అవి కావాలంటే పశు పోషణ కూడా ఉండాలి. ప్రస్తుతం పాడి పరిశ్రమ అటకెక్కడంతో గ్రామాల్లో వాటి కొరత బాగా ఉన్నట్టు తయారీ కేంద్రాల యజమానులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి కూడా సరైన సహకారం లభించడం లేదు.

రసాయనిక ఎరువుల కంటే మేలు...

రసాయనిక ఎరువుల్లో సింథటిక్ కోటింగ్ ఎక్కువగా ఉంటుంది. ఇది భూమిని గట్టిపరుస్తుంది. భూమిలో పేరుకుపోయిన ఈ రసాయనాలు అమ్మోనియం గ్యాస్‌ను వెలువరిస్తాయి. ఇది పంటకు నష్టం కలిగిస్తుంది. భూమి నిస్సారమై మిత్ర కీటకాలు కూడా నశించిపోతాయి. వర్మీ కంపోస్ట్ నిస్సారమైన భూమిని సారవంతంగా మారుస్తుంది. రసాయన ఎరువుల ద్వారా భూమిలో ఇంకిపోయిన భాస్వరం, పొటాషియం, నత్రజనిని మళ్లీ పంటకు ఉపయోగపడేలా చేస్తుంది. పంటకు కావలసిన హార్మోన్లు, విటమిన్లు, సూక్ష్మ పోషకాలు, మధ్య పోషకాలు, జింక్ పూర్తి స్థాయిలో లభిస్తుంది. పైరుకు రోగాలను తట్టుకునే శక్తి వర్మీ కంపోస్ట్ ద్వారా లభిస్తుంది. ఒక ఎకరాకు 500 కేజీల వర్మీ కంపోస్ట్ వేసుకోవాల్సి ఉంటుంది. వర్మీకంపోస్ట్ 40 కేజీలకు రూ.300 ఖర్చవుతుంది. అదే రసాయనిక ఎరువులకు రూ.1000 దాకా ఖర్చవుతుంది.

తయారీ ఇలా...

వర్మీకంపోస్ట్ తయారీలో భాగంగా మొదట తొట్టెను ఏర్పాటుచేసి అందులో వరి గడ్డిని ఓ లేయర్‌గా వేయాలి. తరువాత ఆరబెట్టిన పేడను వేసి దానిపై తడిచెత్తను వేయాలి. దానిని మూడు రోజులు మగ్గనిచ్చి ఆపై వానపాముల సీడ్‌ను అందులో చల్లి పేడవేసి అలకాలి. తరువాత జీవామృతం పోసి ప్రతిరోజు స్ప్రేయర్ ద్వారా నీళ్ల చల్లుతూ ఉండాలి. 20 నుంచి 30 రోజుల్లోపు వానపాములు పూర్తిస్థాయిలో ఉత్పత్తి అవడం ద్వారా ఓ మిశ్రమంలా మారుతుంది. పై భాగంలో ఉన్న మిశ్రమాన్ని జల్లించి ఆరబెట్టడం ద్వారా వర్మీ కంపోస్ట్ తయారవుతుంది. వర్మీకంపోస్ట్ తయారుచేసే ప్రాంతంలో పాములు, కప్పలు రాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. పై భాగంలోని మిశ్రమాన్ని తీసేసిన ప్రతిసారీ జీవామృతం పోస్తూ మగ్గబెట్టాలి. మిశ్రమం పూర్తిగా వాడేసిన తరువాత మళ్లీ తయారీ ప్రారంభించుకోవాలి.

వర్మీకంపోస్టు సేకరణ కష్టంగా ఉంది



మంగళగిరి నియోజకవర్గంలో మొట్టమొదటగా పెనుమాకలో వర్మీకంపోస్ట్ తయారీకేంద్రాన్ని ఏర్పాటు చేశాను. వర్మీకంపోస్ట్ వాడిన రైతుల వద్ద నుండి మంచి స్పందన వచ్చింది. అయితే గ్రామాల్లో పాడిపరి శ్రమ తగ్గడంతో వర్మీకంపోస్ట్ తయారుచేసే వ్యర్థాలను సేకరించడం కష్టంగా మారింది. ప్రస్తుతం గోశాల, ఇతర ప్రాంతాలనుంచి ఆవు మూత్రాన్ని సేకరించి పంచగవ్య తయారుచేస్తున్నాం. ఇది కూడా మంచి ఫలితాన్నిస్తుంది. –సురేంద్ర, పెనుమాక

రసాయన ఎరువులు క్రమేపీ ఆపేయాలి



వర్మీకంపోస్ట్‌తో రైతులకు మేలు. అయితే తొలిసారే రసాయన ఎరువులు పూర్తిగా ఆపేయకూడదు. వర్మీకంపోస్ట్‌తో పాటు రసాయన ఎరువులు కొద్ది కొద్దిగా వాడుకుంటూ వచ్చి మూడు పంటల తరువాత పూర్తిగా నిలిపివేయాలి. ఆపై వర్మీకంపోస్ట్ మాత్రమే వేసుకుంటుంటే చాలు. పంటల సాగులో మంచి ఫలితాలు చూడవచ్చు. –మోదుగుల శ్రీను

వర్మీకంపోస్టు వరుసగా వాడితే ఉపయోగం



పెనుమాకలో గతంలో వర్మీకంపోస్ట్ తయారుచేసేవారు. 2 సంవత్సరాలు వరుసగా వాడితే దాని ఫలితం కనిపించింది. ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో తిరిగి రసాయనిక ఎరువులనే వాడుతున్నా. వర్మీకంపోస్ట్ వాడినప్పుడు భూమిలో మెతకదనం కన్పించింది. వర్మీకంపోస్ట్ వలన మొదట సంవత్సరం దాని ఫలితం కనిపించకపోయినా, రెండవ సంవత్సరం కనిపిస్తుంది. వరుసగా వాడితే అది ఎంతో ఉపయోగకరం. –మేకా విశ్వనాథరెడ్డి, రైతు

రేపు లూయీ బ్రెయిలీ దినోత్సవం

నెహ్రూనగర్(గుంటూరు): లూయి బ్రెయిలీ దినోత్సవం గురువారం గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని లూయి బ్రెయిలీ (సుధా మెమోరియల్) ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు విజువల్లి చాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బారావు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ అంశాలపై తీసుకోదగిన చర్యల గురించి చర్చిస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రతి అంధుడు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని తెలియజేశారు.

యార్డులో 39,428 బస్తాల మిర్చి అమ్మకం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 36,143 బస్తాల మిర్చి రాగా, గత నిల్వలతో కలిపి 39,428 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.2,800 నుంచి రూ.9,300 వరకు ధర లభించింది. నాన్ ఏసీ ప్రత్యేక రకాలకు రూ.3,000 నుంచి రూ.11,000 వరకు, ఏసీ కామన్ రకం మిర్చి రూ.2,100 నుంచి రూ.8,700 వరకు ధర, ఏసీ ప్రత్యేక రకాలకు రూ. 3,500 నుంచి రూ.9,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.1,000 నుంచి రూ.5,000 వరకు ధర లభించింది. యార్డులో ఇంకా 3,414 బస్తాల మిర్చి నిల్వ ఉన్న ట్టు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

తాతయ్యను ఆసుపత్రికి తీసుకెళ్తూ యువకుడి మృతి

జాతీయ రహదారిపై టిప్పర్‌ను ఢీకొన్న బైక్



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫణీంద్ర

పెదకాకాని: తాతయ్యను ఆసుపత్రికి తీసుకువెళ్తున్న యువకుడిని మృత్యువు టిప్పర్ రూపంలో కబళించిన సంఘటన జాతీయ రహదారిపై ఎన్టీఆర్ మానసస రోవరం వద్ద చోటు చేసుకుంది. మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామ శివార్లలో జాతీయ రహదారిపై ముందు వెళుతున్న టిప్పర్‌ను బైక్ ఢీకొనడంతో బైక్‌ను నడుపుతున్న జొన్నా ఫణీంద్ర(25) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామానికి చెందిన జొన్నా కోటేశ్వరరావు, వెంకటేశ్వరమ్మకు ఇద్దరు సంతానం. వారిలో కుమారుడు ఫణీంద్ర సంగండైరీలో లాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం ఫణీంద్ర తన తాతయ్య సింహాద్రి నాగేశ్వరరావుకు కంటి వైద్యపరీక్షలు చేయించేందుకు బైక్‌పై ఎక్కించుకుని పెదకాకాని బయలుదేరాడు, బైక్ మార్గమధ్యలో జాతీయ రహదారిపై ఎన్‌టిఆర్ మానసస రోవరం సమీపంలోకి చేరుకునే సరికి ఎదురుగా వెళుతున్న టిప్పర్ డ్రైవర్ ఒక్కసారిగా ఎడమవైపునకు తిప్పి సడన్‌బ్రేక్ వేశాడు. దీంతో వెనుక ఉన్న బైక్ వేగం నియంత్రించలేక అదే వేగంతో టిప్పర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో ఫణీంద్ర తలకు బలమైన గాయాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందగా వెనుక కూర్చున్న నాగేశ్వరరావుకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి పోలీసులు, హైవే సిబ్బంది చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి మేనమామ సింహాద్రి శివన్నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీహెచ్ చంద్రమౌళి తెలిపారు.

సామరస్యంగా గొట్టిపాడు సమస్య పరిష్కారం

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రావెల

ప్రత్తిపాడు:ఇరువర్గాలు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాడు శాసనసభ్యుడు రావెల కిషోర్‌బాబు అన్నారు. ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక వర్గంతో దాదాపుగా మూడు గంటల పాటు స్వయంగా మాట్లాడానని, రెండవ వర్గంతో ఫోన్లో మాట్లాడానన్నారు. ఇరుపక్షాలు పొరపాట్లు చేశాయన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సమస్యను సామరస్యంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే ఆలోచనలో ఇరువర్గాలు ఉన్నట్టు తెలిపారు.

ఉద్యమంగా మార్చేందుకు కొందరు ప్రయత్నాలు..

సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు తాము ప్రయత్నిస్తుంటే మరో పక్క ఈ సమస్యను చిలువలు పలువలుగా చిత్రీకరించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మార్చేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. వదంతులను నమ్మవద్దని ఇరు వర్గాలకు విజ్ఞప్తి చేశారు. ఒక్కో వర్గం నుంచి ఐదుగురు పెద్దలు, ఐదుగురు యువకులతో రెండు వర్గాల నుంచి శాంతి కమిటీలను ఏర్పాటు చేయనున్నామన్న ప్రతిపాదనకు రెండు వర్గాలు సుముఖత వ్యక్తం చేశాయన్నారు.

విద్యార్థులతో వెట్టి చాకిరీ



దూరం నుంచి నీళ్లు తెస్తున్న విద్యార్థి



దగ్గరుండి మరుగుదొడ్డి కడిగిస్తున్న ఉపాధ్యాయుడు

పిట్టలవానిపాలెం (బాపట్ల): పలక, బలపం పట్టించి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులచే వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. బకెట్‌లతో నీళ్ల తెప్పించి మరుగు దొడ్లు కడిగిస్తున్నారు. ఈ దృశ్యం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం శివారు మంగలిపాలెంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉదయం కంటబడింది. ఒక ఉపాధ్యాయుడు దగ్గరుండి మరీ విద్యార్థులతో పాఠశాలలో మరుగుదొడ్లను శుభ్రం చేయిస్తుండడం గమనార్హం. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కారంకి వాణిని వివరణ కోరగా తాను రికార్డులు రాసుకుంటున్నానని బయట ఏం జరుగుతుందో తనకు తెలియదని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.

టీడీపీ ఎమ్మెల్యేకు

స్వపక్షంలోనే నిరసన స్వరం

రోడ్డు పనులకు అడ్డుపడుతున్నారంటూ ఆరోపణ

వినుకొండ :

మండలంలోని పెద కంచర్ల జెడ్పీ రహదారి నిధులు విడుదలై ఏడాది గడుస్తున్నా ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడంతో ఆగ్రహం చెందిన ఆ ప్రాంత టీడీపీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఇంటి ముందు నిరసన వ్యక్తం చేశారు. ఒంగోలు రహదారి నుంచి గ్రామానికి కలుపుతున్న రహదారి నిర్మాణానికి రూ.20 లక్షల ఎంపీ నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు విడుదలయ్యాయని, అయితే రాజకీయ కారణాలతో ఎమ్మెల్యే జీవీ పనులు ప్రారంభం కాకుండా అడ్డుపడుతున్నారని వారు ఆరోపించారు. సహనం నశించి తాము ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందించకపోవడం గమనార్హం.



ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నేతలు

సమష్టి కృషితోనే ఐఈఏ సక్సెస్

ఏఎన్‌యూ: ఐఈఏ సభ నిర్వహణ అధికారులు, వర్సిటీ అధికారులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థుల సమష్టి కృషితోనే ఐఈఏ (ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్) శతాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించగలిగామని వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఐఈఏ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా మంగళవారం వర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో నిర్వహించిన 'థ్యాంక్స్ గివింగ్' (కృతజ్ఞతలు తెలిపే) కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జాతీయ స్థాయిలో వర్సిటీకి పేరు ప్రఖ్యాతులు తేవడం మంచి పరిణామమన్నారు. గతంలో జాతీయ స్థాయి క్రీడలను సమర్థంగా నిర్వహించామన్నారు. ఎవరికి అప్పగించిన బాధ్యతలు వారు నిర్వహించారని కొనియాడారు. ఐఈఏ ఏర్పాట్ల కమిటీ కన్వీనర్ ఆచార్య ఎం.వి.ఎన్.శర్మ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన సభను విజయవంతంగా నిర్వహించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్ పాల్, ఐఈఏ లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం.కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్

వర్సిటీ ఉద్యోగి సస్పెన్షన్

ఏఎన్‌యూ: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో రిమాండ్‌లో ఉన్న వర్సిటీ ఉద్యోగి శ్రీనివాసరెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసులో డిసెంబరు 5వ తేదీన అరెస్టు అయి నాలుగు రోజులపాటు రిమాండ్‌లో ఉండి అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలు రిమాండ్‌లో ఉంటే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలనే నిబంధనలను అనుసరించి వర్సిటీలో టైమ్‌స్కేల్ ఎన్‌ఎంఆర్‌గా పనిచేస్తున్న ఈమని శ్రీనివాసరెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఇదే కేసులో రిమాండ్‌లో ఉన్న ఇతని భార్య వర్సిటీ రోజువారి వేతన ఉద్యోగి అయిన కె.దుర్గాంబికను కూడా విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..


బాదంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు





అలుపెరుగని అడుగులు

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో
వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట
నడుస్తున్న రైతన్న

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

“నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

“అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

